స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 53 | హైదరాబాద్ | శనివారం 24-2-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

కెన్నెడీ-మాక్మిలన్‌ల ధోరణిపట్ల కృశ్చేవ్ విచార ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 23

జెనీవాలో నిరాయుధీకరణ చర్చలకై తాను సూచించినట్లు 18 రాజ్యాల అధినాయక సమావేశానికి అంగీకరించనందుకు విచారము వెల్లడిస్తూ రష్యా ప్రధాని కృశ్చేవ్ నేడు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌లకు లేఖలుపంపాడు. అయినా వారు తమ తుదినిర్ణయాన్ని ప్రకటించలేదనే తాను ఆశిస్తున్నానని కృశ్చేవ్ అన్నాడు.

అల్జీరియాలో తీవ్ర అశాంత పరిస్థితి

అల్జీర్స్, ఫిబ్ర 23: అల్జీరియాలో యుద్ధవిరమణ ఒప్పందం మరో వారంరోజుల్లోనే అమల్లోకి రాగల అవకాశాలున్న పరిస్థితిలో కూడా నేడు అల్జీరియాలో కొట్లాటలు, హత్యలు, విధ్వంసకచర్యలవల్ల 32మంది చనిపోయారు. అల్జీర్స్ నగరంలోనే మధ్యాహ్నం వరకు 8 మంది చనిపోయారు. నిన్న నల్గురు పోస్టుమన్‌లు హత్యకావింపబడడంతో నేడు నగరంలో తంతిపాలాశాఖ సిబ్బంది అంతా సమ్మెచేశారు. టెర్రరిజం సువ్యాప్తంగా ఉన్నందున విమానయాన సిబ్బంది కూడా నేడు పనుల్లోకి రాలేదు. ఓరాన్‌లో 10 మంది మరణించారు. బోన్‌లో రైల్వే సమ్మె ప్రారంభమైంది. టీచరుపై అత్యాచారం జరిగినందున బోన్‌లో విద్యార్థులు కూడా సమ్మె చేస్తున్నారు.

మతస్వేచ్ఛను దుర్వినియోగ పరచే ప్రతీపశక్తుల్ని ఓడించండి

రాష్ట్రంలో 79 అసెంబ్లీ నియోజక వర్గాలలో పోలింగు

నాల్గవరోజుఓటింగుతో ఏడు ఆంధ్ర, ఐదు తెలంగాణ జిల్లాలలో ఎన్నికలుపూర్తి

హైద్రాబాదు, ఫిబ్ర 23

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నేటి నాల్గవరోజు పోలింగ్ కార్యక్రమంలో 79 అసెంబ్లీ నియోజకవర్గాలకు, 87లోకసభనియోజకవర్గాలకుఓటింగ్ పూర్తి అగుటచే 800అసెంబ్లీ నియోజకవర్గాలలో 270 మరియు 48 లోకసభ నియోజక వర్గాలలో 20 కి పోలింగు ముగిసినట్లవుతున్నది.

ఇంకా 28 అసెంబ్లీ నియోజకవర్గాలకు మరియు ఒకలోకసభ నియోజకవర్గానికి పూర్తిగా పోలింగుజరుగవలసి ఉంది, మిగతా 9 లోకసభ స్థానాలకు పాక్షికంగాజరుగవలసినపోలింగుపూర్తి అవుతే రాష్ట్రంలో యెన్నికలు ముగుస్తాయి.

మెదక్‌జిల్లాలోని రామాయంపేట నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఒకఅభ్యర్థి జీపు ప్రమాదములో మరణించుటచే మార్చి 11 వ తేదీ వరకు పోలింగు వాయిదా వేయబడినది.

ఆంధ్రప్రాంతంలోని 7 జిల్లాలు, తెలంగాణా ప్రాంతములోని 5 జిల్లాలలో పోలింగు నేటితోపూర్తవుతుంది ఇంకా 8 జిల్లాలలో పోలింగు పూర్తి కావలసి ఉన్నది.

ఇదివరకు కాంగ్రెసుపార్టీ 6 స్థానాలను పోటీలేకుండానే గెలచింది

ఆంధ్రప్రదేశ్‌లో 301అసెంబ్లీస్థానాలు, 43లోకసభస్థానాలు కలవు. ఒక్క అసెంబ్లీ స్థానానికిమాత్రం మైనారిటీ వర్గం ప్రతినిధిగా ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటీనుండి ఒకరిని గవర్నరు నామినేట్ చేస్తారు.

నేడుపోలింగుఅయిన పార్లమెంటరీ నియోజక వర్గాలనుండి నిలబడుచున్న వారిలో శ్రీ అనంతశయన అయ్యంగార్, శ్రీ బెజవాడగోపాలరెడ్డి, శ్రీ వి.యస్. మూర్తి, శ్రీ ఎన్. జి. రంగా శ్రీ రావినారాయణరెడ్డి ముఖ్యులు. శ్రీ తెన్నేటి విశ్వనాథం పోటీ చేస్తున్నవిశాఖపట్నంస్థానానికిమరియు మాడుగులస్థానానికి ఫిబ్రవరి 19 నాడే పోలింగు జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యను సత్తెనపల్లినియోజకవర్గంనుండిఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ మరియుస్వతంత్రపార్టీ బలపరుస్తున్నవి. ఇతనికి కాంగ్రెసు మరియు జనసంఘ అభ్యర్థులు పోటీగా నిలబడ్డారు.

భద్రాచలం జనరల్ స్థానానికి ప్రస్తుత రిజర్వుసీటు ఎం. ఎల్. ఏ.గా ఉన్న శ్రీమతి వాజీ రమణారావు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీకి నిలవగా ఆమెతో మహ్మద్ తహసీల్ (కమ్యూ) మరిద్దరు ఇండిపెండెంట్లు పోటీచేసిన నియోజకవర్గం కూడా నేడు పోలింగ్ జరిగిన వాటిలో ముఖ్యమైనది.

నేడుమిర్యాలగూడా పార్లమెంటు సీటు క్రింది రామన్నపేట, దేవరకొండ, నకిరేకల్లు నియోజక వర్గాల్లో పోలింగ్ చాలా ఎక్కువగా సాగింది నేడు ఈ ప్రాంతాల్లో అనేక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పత్రికా విలేఖరులకు ప్రతిచోట ఎక్కువ క్యూలు, అందులోనూ మహిళలు కనిపించారు. నార్కెట్‌పల్లిలో 10 గంటల తర్వాత ఒక్క ఓటరు కూడా రాలేదు. ఆలోపునే 599 మందికి 200 మంది ఓట్లువేసిపోయారు. మిర్యాలగూడా, నల్గొండ పార్లమెంటరీ నియోజక వర్గాలక్రింద నేటి అసెంబ్లీ పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో నల్గొండ జిల్లాలో ఎన్నికలు ఎట్టి సంఘటనా లేకుండా ముగిసినట్లే అయింది.

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం నియోజకవర్గం క్రింది ఒక పోలింగ్ కేంద్రంలో నల్గురు మినహా మొత్తం 893 మంది ఓటర్లు ఓటువేశారట. ఇంత పూర్తి పోలింగ్ చాలా అరుదుగా ఉన్నట్లు తెలుపబడుతున్నది.

ఇబ్రాహింపట్నం నియోజకవర్గంలోని ముక్కునూరు గ్రామం ఓటర్లు మొత్తం 291 మందికి 280 మంది ఉదయం 11 లోపునే రెండుమైళ్ళదూరానగల మైలారం గ్రామానికివెళ్ళి ఓట్లు వేసి వచ్చి తమ గ్రామంలో చనిపోయిన ఒక స్త్రీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నిజామాబాద్, జూకల్లుల్లో ప్రశాంతంగా ఓటింగ్ ముగిసింది. నిజామాబాద్‌లో పర్దా స్త్రీలు ఎక్కువగా పోలింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం మీద 45-50 శాతం ఓట్లు పోలైనట్లు అంచనా. ఖమ్మంజిల్లాలో వేంసూరు, బూర్గుంపాడులలో కూడా ఖాళీ పోలింగ్ జరిగింది.

24 వ తేదీన పోటింగ్ జరిగే ప్రదేశాలు

ఆంధ్రప్రదేశ్‌లో యీవాళ అంటే ఫిబ్రవరి 24 వ తేదీ శనివారం క్రింద పేర్కొన్న పార్లమెంటరీ నియోజక వర్గాలలోనూ, శాసనసభా నియోజక వర్గాలలోనూ పోలింగ్ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ లో: -

పార్లమెంటరీ నియోజకవర్గాలు-2.

1. గద్వాల్, 2. విశాఖపాట్నం.

శాసనసభా నియోజకవర్గాలు: - 2.

1. నాగర్‌కర్నూల్, 2. నారాయణఖేడ్.

24 న జరిగే ఎన్నికలతో విశాఖపాట్నం గద్వాల పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు ముగుస్తాయి. విశాఖపాట్నం నుండి గత ఎన్నికల్లో పోటీ లేకుండా గెలిచిన మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీమతి సంగం లక్ష్మీబాయి, గద్వాల నుండి భారత విదేశాంగ వ్యవహారాల శాఖలో ప్రముఖ వ్యక్తిగా దేశసేవ చేసిన రాజా రామేశ్వరరావు కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు. రేపటి ఎన్నికల్లోపాల్గొనవలసిన మొత్తం ఓటర్లసంఖ్య లక్షా 81 వేల పైచిలుకు ఉంది.

పంజాబు, కేరళ, ఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతం)లలో యీవాళ (ఫిబ్రవరి 24) పోలింగ్ జరుగుతుంది. 20 మిలియన్‌లకు పైచిలుకు ఓటర్లు నేటి పోలింగులో పాల్గొంటారు. పంజాబు నుంచి లోకసభకు 22 మంది సభ్యులను శాసనసభకు 154 మంది సభ్యులను ఎన్నుకోవలసిఉంది. కేరళనుంచి లోక్‌సభకు 18 మంది సభ్యులను, ఢిల్లీనుంచి లోక్‌సభకు 5 గురుసభ్యులను ఎన్నుకోవలసి ఉంది.

అస్సాములో ఎన్నికల పోలింగ్ ప్రారంభమై ఇది రెండవ రోజు. మధ్యాసులో ఇది నాల్గవ రోజు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది అయిదవరోజు. మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో ఇది ఆరవరోజు

బీహారు, గుజరాతు, మహారాష్ట్ర, మైసూరు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్ త్రిపురాలలో యీవాళ పోలింగు ఉండదు.

25 న నగరంలో పోలింగ్

హైద్రాబాదు నగరములోపాటు ఈక్రింది 25 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఫిబ్రవరి 25 వ తేదీన పోలింగు జరుగుతుంది.

హైద్రాబాదు జిల్లా:. ముషీరాబాదు, సుల్తాన్‌బజారు, జేగంబజారు, ఆసిఫ్‌నగరు, హైకోర్టు, మలక్‌పేట, యాకుత్‌పురా, పత్తర్ ఘట్టి, నికింద్రాబాదు, నికింద్రాబాదు కంటోన్మెంటు, జూబ్లీ హిల్సు.

తూర్పు గోదావరి జిల్లా:-ఎల్లవరం రాజమండ్రి, కాకినాడ. కృష్ణాజిల్లా:- విజయవాడ దక్షిణ, విజయవాడ ఉత్తరం. గుంటూరుజిల్లా:- గుంటూరు 1, గుంటూరు 2. ఆదిలాబాదుజిల్లా:- మధోల్, చిన్నూరు. వరంగల్ జిల్లా:- వరంగల్, ధర్మసాగరం, చెన్నూరు, నర్సంపేట, పర్కాల.

ఈనియోజకవర్గాలతో బాటు హైద్రాబాదు నగరములోని పార్లమెంటు సీటుకు పోలింగ్ జరుగుతుంది. మరి 8 లోకసభ స్థానాలకు ఆరోజు పాక్షికంగా పోలింగు జరిగి మొత్తం పోలింగ్ ముగుస్తుంది.

మొత్తం 800 అసెంబ్లీ స్థానాల్లో 275 అసెంబ్లీ స్థానాలకు అప్పటికే పోలింగ్ పూర్తి అయి ఉంటుంది కాబట్టి తుదినాటిపై నియోజక వర్గాలలో పోలింగు ఉధృతంగా జరుగుతుందని అనుకొంటున్నారు. రామాయంపేట నియోజక వర్గానికి మాత్రం పోలింగ్ మార్చి 11 వ తేదీకి వాయిదావేశారు.

కాంగ్రెసు అభ్యర్థులకే మోమిన్ల ఓటు

మోమిన్ నాయకుడు అబ్దుల్ ఖయూం విజ్ఞప్తి

హైద్రాబాద్, ఫిబ్రవరి 23

జనరల్ ఎన్నికలలో పోటీచేయు కాంగ్రెసు అభ్యర్థులను బలపరచవలసిందని విజ్ఞప్తిచేస్తూ అఖిభా మోమిన్ మహాసభ రాష్ట్రశాఖ తన అనుబంధ శాఖా సంస్థలకు ఒక సర్క్యులర్ పంపింది. అఖిలభారత మోమిన్ మహాసభ నాయకుడు అబ్దుల్ ఖయూం ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే ఓటుచేయుట ద్వారా కాంగ్రెసు సంస్థకు తోడ్పడవలసిందని మోమిన్లకు సలహాయిచ్చారు. దేశంలో జాతీయ సమైక్యతకై జరిగే కృషికి తోడ్పడుటకై మోమిన్లు ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించాలనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

కాంగ్రెసునే గెలిపించాలని జంటనగరాల ఓటర్లకు విజ్ఞప్తి

నగర దళితజాతి సంఘ అధ్యక్షులు మున్సిపల్ కార్పొరేషను సభ్యుడు శ్రీ బి. యం. రాజు ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం చేకూర్చవలసిందని జంటనగరాల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాదునుంచి లోక్‌సభకు అసెంబ్లీకి ఎన్నికలలో పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు అహ్మద్ మొహియుద్దీన్, కె.ఎస్. నారాయణ, బి.వి. గురుమూర్తిలకు విజయం చేకూరుటకై కృషి చేయవలసిందని స్థానిక యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీయం. రామచంద్రయ్య సికింద్రాబాదు యువతీ యువకులకు విజ్ఞప్తిచేశారు. ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం చేకూర్చుటకై జంటనగరాలలోని యువతీ యువకులు తమ కర్తవ్యాన్ని నిర్వహించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారాయన.

బొగ్గులకుంట, దత్తానగర్ హరిజన యువజన సంఘాల అధ్యక్షుడు శ్రీ ఎన్. నరసింహ, శివశంకరలు కూడా ప్రకటనలు చేస్తూ జంటనగరాలలోని హరిజనులంతా కాంగ్రెస్‌కే ఓటు చేయాలని కోరారు.

.....

'అభ్యున్నతికి ఓటు వేశాం'

దొమ్మాట నియోజక వర్గంలోని ముగ్గురుముసలి స్త్రీలజవాబు

సిద్దిపేట, ఫిబ్రవరి 23

నిన్న ఎన్నికలు జరిగిన దొమ్మాట నియోజకవర్గములోని ఒక బూతులో 92సంవత్సరాలవయస్సుగల సత్యమ్మ, 95సంవత్సరాలవయస్సున్న లచ్చమ్మ, 98పండ్ల అంతమ్మ అను స్త్రీలు ఓటు వేశారు. వారు బయటికి వచ్చినప్పుడు ప్రశ్నించగా తాము అభ్యున్నతికి ఓటు వేశాం అని పేర్కొన్నారు

గత ఎన్నికలకన్నా యీ సారి ఓటర్లలో చైతన్యము అధికముగా ఉన్నట్లుప్రస్తావించి సిద్దిపేటతాలూకా కుకునూరుపల్లి పంచాయతి సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి యీ విషయము తెలిపారు.

1961 లో ప్రజ్ఞచూపిన క్రీడాకారులు

ఉపరాష్ట్రపతిచే మార్చి 14 న అర్జున బహూకృతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

1961 లో ప్రజ్ఞప్రదర్శించిన క్రీడాకారులకు ప్రత్యేక బహూమతులివ్వడం ద్వారా గౌరవించే ఒక పథకాన్ని అఖిల భారత క్రీడాసంస్థ సిఫార్సుపై భారత ప్రభుత్వం నికర పరిచింది ధనుర్విద్యలో ప్రవీణుడూ, మహాభారతంలో నాయకులలో ఒకడైన అర్జునుని పేరిట అర్జున బహుమతులని వీటిని వ్యవహరిస్తారు.

ఈ అర్జున బహుమతులను భారత ఉపరాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మార్చి 14 వ తేదీ బుధవారం నాటి సాయంత్రం రాష్ట్రపతి భవనంలో ఒక ప్రత్యేక సమ్మాన సభలోక్రీడాకారులకుబహూకరిస్తారు.

ఆయా క్రీడా సంస్థలే యీ బహుమతులనుక్రీడాకారులనునిర్ణయిస్తారు.

భారత ప్రభుత్వం మార్చి 12, 13, 14 తేదీలలో క్రీడాకారుల మహాసభను కూడా యేర్పాటు చేస్తోంది. దేశంలో క్రీడారంగం సర్వతోముఖాభివృద్ధికి సంబంధించిన సమస్యలను ఆ సభ చర్చిస్తుంది. ఈ సభలో అఖిల భారత క్రీడా సంస్థల, రాష్ట్ర క్రీడా సంస్థల ప్రతినిధులూ క్రీడారంగాన్ని గురించి రచనలు చేసేవారూ పాల్గొంటారు.

ఓట్లు వేయకుండా ఓటర్ల తిరుగుముఖం?

విశాఖపట్నంలో పర్పాట్లు సరిగాలేవని ఒక ఫిర్యాదు

హైద్రాబాదు, ఫిబ్రవరి 23

విశాఖపట్నంలోని కొన్ని పోలింగ్ బూత్‌లలో తగు సౌకర్యాలు లేవన్న ఫిర్యాదుచేస్తూ చాలా మంది ఓటర్లు ఓట్లు వేయకుండానే తిరిగి వెళ్ళిపోయారని తెలుస్తున్నది. ఇటువంటి ఫిర్యాదు తనకేమీ అందలేదనిహైద్రాబాద్‌లో ముఖ్య ఎన్నికల అధికారి అన్నారు.

విశాఖపట్నంలోని ఒక బూత్‌వద్ద జిల్లాకలెక్టరే స్వయంగా ఒక ఓటరును ఓటు వేయడానికి తీసుకువెళ్ళాల్సి వచ్చిందట.

జంట నగరాల ఓటర్లకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

అధికారానికి రాగల శక్తిలేని ఇతరులెవ్వరి కైనా వేసేఓటు నిరుపయోగమేనని వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 23

ప్రతి వారికీ మతస్వేచ్ఛఉన్న మనసెక్యులర్ ప్రజాస్వామ్యంలో ఆమతస్వేచ్ఛను దుర్వినియోగపరచుకొంటూ మతం ఆధారంగా జాతి అభ్యున్నతికి నష్టకరంగా పరిణమించే శక్తుల్ని ఆందోళనల్ని సహించడంమాత్రం జరుగదనీ రానున్న రోజుల్ని గమనించి జాగ్రత్తగా మెలగండనీ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు సుల్తాన్ బజార్ క్లాక్ టవర్ వద్ద జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో మతవాద శక్తులకు హెచ్చరిక చేశారు. కాంగ్రెసునే గెలిపించడం ద్వారా ప్రధాని నెహ్రూను బలపరచవలసిందిగా ఆయన జంటనగరాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడే గుంటూరు నుండి తిరిగివచ్చారు. అక్కడ, విజయవాడ ప్రాంతాల్లోనూ ఆయన కాంగ్రెసు ప్రచార సభలలో ప్రసంగించారు. కోడుమూరులో (తన నియోజకవర్గం) పోలింగ్ అనంతరం ఆయన శ్రీ కొత్తరఘురామయ్యకు ఇతర కాంగ్రెసు అభ్యర్థులకుగాను ప్రచారంచేస్తూ గుంటూరు జిల్లాలో పర్యటించారు.

శ్రీ సంజీవయ్య నేడు నగరానికి రాగానే జంటనగరాల కాంగ్రెసు ఎన్నికల ప్రచారములో పాల్గొని అరడజను సమావేశాలలో ప్రసంగించారు. సుల్తాన్‌బజార్ సమావేశంలో ప్రసంగించిన అనంతరము ఆయన నికింద్రాబాదులో స్టేషన్ వద్దను, మరికొన్ని చోట్ల, సికాఫలమండిలోను జరిగిన సమావేశాలలో ప్రసంగించి కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించి సెక్యులర్ ప్రజాస్వామ్యాన్ని బలపరచాల్సిందిగా కోరారు. నేటిరాత్రి ఆయన శ్రీమతి మాసూమా బేగం నియోజక వర్గమైన పత్తర్‌గట్టిలో ప్రసంగించడముతో ఎన్నికల ప్రచారాన్ని ముగించారు. ఆయన పాల్గొన్న అన్ని సభలలోను పండిత నరేంద్రజీ వెంట ఉండి, ఆయన కూడా ప్రసంగించారు.

శ్రీ సంజీవయ్య నగర సభలలో ప్రసంగిస్తూ మజ్లిస్ మతశక్తుల విజృంభణను నిరసించారు. ఈ ఎన్నికల రూపములో వారు అసెంబ్లీకి, పార్లమెంటుకు ఎక్కి తమ మత తత్వాన్ని ప్రదర్శించడానికి ప్రయత్నిస్తున్నారనీ ఈ మత ప్రతీపశక్తుల్ని ఓడించాల్సిన కర్తవ్యం జంటనగరాల ప్రజలపై ఉన్నదనీ ఆయన ఉద్బోధించారు మజ్లిస్ తక్షత్తడంతో జనసంఘం కూడా నేనున్నానంటున్నది. కాని నిజానికి జనసంఘం వెనుకజనంలేదుఅని శ్రీసంజీవయ్య అన్నారు.

కాంగ్రెసు తప్ప అధికారానికి రాగలపార్టీ మరొకటిలేదు. కాబట్టి స్వతంత్రులకుకాని ఇతర పక్షాలకు గాని వారివారి వాగ్దానాలకు మోసపోయి ఓటువేసే వారుంటే వారు ఓటుహక్కునువిరుపయోగపరచుకున్నట్లేకాగలదనిశ్రీసంజీవయ్యఅన్నారు

హైద్రాబాదునుండి నికింద్రాబాద్ నుండి పార్లమెంటుకు పోటీచేస్తున్నడా॥ మేయ్యోకే అహ్మద్ మొహియుద్దీన్‌లను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు ఎన్నికల ప్రచారానికి తుదిగడువు. రేపటినుండి నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. కాబట్టి నేడేఅన్ని పక్షాలవారూ తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగించారు ప్రతి మొహల్లాలోనూ ఊరేగింపులు సమావేశాలు సాగాయి.

నగరంలో కాంగ్రెసుతరపున నేటి సాయంత్రం బ్రహ్మాండమైన ఊరేగింపు సాగింది. వివిధ నియోజకవర్గాలనుండి వచ్చిన ఊరేగింపులన్నీ కూడ సుల్తాన్ బజారువద్దకూడి పెద్ద ఊరేగింపుగా మారింది. అక్కడఊరేగింపులోముఖ్యమంత్రి కూడా చేరారు. నగర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎర్రనంత్య నారాయణ, మున్సిపల్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీజయాచారి ఊరేగింపునకు నాయకత్వం వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఎన్నికల ప్రచారపర్యటన సందర్భంగా చాలా అలిసినట్లు కనిపించారు. తన పర్యటనను సమీక్షిస్తూ ఆయన కాంగ్రెసుకు యీసారి కూడా మంచి మెజార్టీ రాగలదన్నారు. ఈనెలాఖరులో మంత్రివర్గం లాంఛనప్రాయంగా సమావేశమౌతుందని ఆయనచెప్పారు.

డా॥ చింతామణి దేశముఖ్

ఢిల్లీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

మాజీ కేంద్రార్థికమంత్రి, యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ మాజీ అధ్యక్షుడునగు డా॥ సి. డి. దేశముఖ్ ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరుగా నియమింపబడ్డారు. ఎన్. కె. సిద్ధాంత ఇటీవల మృతి చెందినందున ఆ ఖాళీ ఏర్పడింది.

సంవత్సరాలకై 2045 మిలియన్ డాలర్లు ఇవ్వడానికి సిద్ధాంతరీత్యా అంగీకరించారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సంఘంవారువచ్చి ఇప్పటికిఇచ్చిన సహాయం వినియోగమైనతీరు, ఇంకా కావలసిన సహాయం, దేశంలో ఆర్థిక స్థోమత పరిశీలించి స్నేహరాజ్యాలు మే 28 న వాషింగ్టన్‌లో సమావేశమయ్యేవాటికి నివేదిక సమర్పిస్తారు.



గాంధీభవన్‌లో 26,27 తేదీలందు ప్రదర్శన లివ్వనున్న టిబెటన్ నృత్య ప్రదర్శకుల బృందం చిత్రం.

మార్చిఆఖరుకు నేపాలు రాజురాక

ఇండియా-నేపాల్ సంబంధాలను గురించి ప్రధాని నెహ్రూతో చర్చలకై ప్రయత్నాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 23

ఇండియా - నేపాల్ సంబంధాల్ని గురించి భారత ప్రధాని శ్రీ నెహ్రూతో చర్చలకై నేపాల్ రాజు మహేంద్ర త్వరలో ఢిల్లీకిరావడానికై ఖాట్మండులోను, ఢిల్లీలోనూ కూడా సమాలోచనలు సాగుతున్నట్లు తెలుస్తున్నది.

ఇండియాలోని నేపాల్ రాయబారి శ్రీ నరప్రతాప థాపా నేడు విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎల్. మెహతాను కలిశారు. ఆయన రెండురోజుల కితం ప్రధాని శ్రీ నెహ్రూనుకూడా కలిసిఉన్నారు.

అయితే మహేంద్రరాజు రాకకు తేదీ ఏమీ నిర్ణయం కాలేదు. ఇదివరకు జనరల్ ఎన్నికల అనంతరం రావచ్చునని సూచింపబడి ఉంది. మార్చి ప్రారంభంలో ఎన్నికలు ముగుస్తాయి కాబట్టి శ్రీ థాపా భారత ప్రభుత్వాధికారులతో మార్చి ఆఖరుకు మహేంద్రరాజు రాకవిషయమై చర్చిస్తున్నట్లు భావింపబడుతున్నది.

పశ్చిమ నేపాల్ ప్రాంతంలో పర్యటించవలసిఉన్న నేపాల్ రాజు భద్రత దృష్ట్యా తన పర్యటన మాకుకొన్నట్లు కూడా ఖాట్మండునుండి వార్త చేరింది. పశ్చిమ నేపాల్‌లో ఇప్పుడు విప్లవ దళాల కార్యక్రమాలు ముమ్మరించి ఉన్నాయి.

మరోవార్త ప్రకారం ఖాట్మండుకు దక్షిణాన బీరంజ్‌కు ఏడుమైళ్ల దూరముగాఉన్న ఒక నేపాల్ కస్టమ్స్ కేంద్రంమీదమంగళవారంనాడు దాడి జరిగిందనీ దాడిదారులు ఇండియా వైపునుండివచ్చి దోచుకున్న విమ్మట మళ్ళీ ఇండియాలోకి పారిపోయారనీ నేపాల్ రేడియో ప్రసారం చేసినట్లు తెలిసింది.

ఎన్నికల తిరునాళ్ళు

నల్గొండ, ఫిబ్రవరి 23

నల్గొండ జిల్లా రామన్నపేట నియోజక వర్గంలోని ఒక పోలింగు స్టేషన్‌వద్ద పత్రికా విలేఖరులతో ముచ్చటించిన ఒక ఓటరు ఎన్నికల్ని తిరునాళ్లతో పోల్చాడు. తిరునాళ్ళయితే ఏడాదికొకసారి వస్తాయి, ఈ ఎన్నికల తిరునాళ్ళు అయిదేళ్ళ కొకసారి వస్తాయి. ఇంతే తేడా అని ఆ ఓటరు అభిప్రాయపడ్డాడు. మరో తేడా కూడా ఆ ఓటరు చెప్పాడు. దేవుడి తిరునాళ్ళకు ప్రజలు స్వచ్ఛందముగా హాజరవుతారు, ఈ ఎన్నికల తిరునాళ్ళకు ఆ యా పార్టీల వారు రమ్మని ఎంతో ప్రచారము చేస్తారట.

జాబితాలో పేరులేని మాజీ ఒరిస్సా మంత్రి

ఓటువేయకుండా నిరాశతో తిరిగి పోయిన పరిస్థితి

కటక్, ఫిబ్రవరి 23

ఒరిస్సా మాజీ మంత్రి శ్రీ రాధానాథరాత్ నేడు పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయడానికి వెళ్ళి ఓటర్ల జాబితాలో ఆయన పేరు లేనందున నిరాశతో తిరిగి వచ్చారు. ఆయన ఒరిస్సా మధ్యాంతర ఎన్నికలలో ఓటుచేసి ఉన్నాననీ యీసారి జాబితాలో పేరు లేకపోవడము ఆశ్చర్యముగా ఉందనీ అన్నారు

.....

అదౌలాతో చర్చలకు షోంబే సంసిద్ధత

అయితే తన భద్రతకై గ్యారంటీలు అవసరమని ప్రకటన

ఎలిజబెత్‌విల్, ఫిబ్రవరి 23

కాంగో ప్రధాని సిరిల్ అదౌలాతో చర్చలనిమిత్తము లియోపాల్డువిల్‌కు వెళ్ళడానికి కటాంగా అధ్యక్షుడు షోంబే అంగీకారం తెలుపుతున్నాడు. అయితే తన భద్రతను గురించిన అవసర గ్యారంటీలు అందిన వెంటనే తాను బయలుదేరగలనని నేడు షోంబే ప్రకటించాడు.

.....

మరుగుజ్జు ఓటరు

రామన్నపేటఫిబ్రవరి 23,

రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గములోని నాగరపల్లి గ్రామములో ఒక పోలింగుస్టేషన్‌లో మొట్టమొదట ఓట్లు వేయవచ్చినవారిలో ఒక మరుగుజ్జు ఉన్నాడు. ఆతడు సరిగా గజం ఎత్తుకూడా లేదు. రెండోసారి జనరల్ ఎన్నికలలో పాల్గొంటున్నాడట. బల్లమీద పెట్టబడిన బ్యాలెట్ పెట్టెలో ఆతడు ఓటు వేయడానికిగాను ప్రిసైడింగ్ ఆఫీసరు ఆతనిని ఎత్తుకోడానికి సిద్ధపడ్డాడు. కాని ఆ మరుగుజ్జుఓటరు ఒప్పుకోక కాలివ్రేళ్ళ మీద నిలబడి కష్టపడి మొత్తానికి వ్యయముగానే ఓటువేశాడు.

త్వరలో పాక్ నూతన రాజ్యాంగ ప్రకటన

ఎన్నికలు గూడా జరుప బడుతాయని హోంమంత్రి జాకిర్‌హుసేన్ ప్రకటన

కరాచి, ఫిబ్రవరి 23

పాకిస్తాన్ నూతన రాజ్యాంగం మార్చి మొదటితేదీన ప్రకటింప బడుతుందని పాకిస్తాన్ హోం వ్యవహారాల మంత్రి జాకిర్‌హుసేన్ నిన్న ధ్రువీకరించారు.

పాకిస్తాన్ రాజ్యాంగం వెల్లడించబడిన తర్వాత ఆ రాజ్యాంగాన్ని అనుసరించి ఎన్నికలు నిర్వహింపబడుతున్నాయి. ఎన్నికల నిర్వహణ కార్యక్రమం గూడా కొద్ది రోజులలో ప్రకటితమవుతుంది.

తూర్పు పాకిస్తాన్‌లోని వివిధభాగాలలో పాకిస్తాన్ విద్యార్థులు విదేశాలలోని పాక్‌విద్యార్థులు జరిపిన ఆందోళనను గూర్చి ప్రస్తావిస్తూ జాకిర్‌హుసేన్ ఒక విదేశీ రాజ్యం వీనిని పోత్సహించిందన్నారు. పాకిస్తాన్‌లోను మరియు పాకిస్తాన్‌కొరకు విదేశాల సృష్టించడానికి పాక్‌శత్రువులు ఒక్క అవకాశాన్ని గూడా వృథా పోనివ్వడము లేదని అన్నారు వీరు. ప్రభుత్వం పరిస్థితుల జాగ్రత్తగా కనిపెడ్తూనే ఉన్నదని అవసరమయిన చర్యల తీసుకోగలదని తెలిపారు.

పాకిస్థాన్‌లో నూతన రాజ్యాంగాన్ని అమలు పరచినంతమాత్రాన వెంటనే ప్రస్తుత సైనికపరిపాలన అంత మొందదని క్రొత్త పార్లమెంటు ఎన్నుకొనబడి రావల్సిందిలో వచ్చే జూన్ లో అది సమావేశపరచబడే వరకుప్రభుత్వంలోమార్పు ఉండబోదని స్పష్టం చేయబడుచున్నది. పాకిస్థాన్‌కు రాజ్యాంగం ప్రకటింపబడిన వెంటనే ఎన్నికల నిర్వహణకై ఒక వ్యవస్థ ఏర్పరచబడుతుంది.

.....

మూడో ప్రణాళిక తుది సగానికిఉండే విదేశీ ద్రవ్యావసరస్థితి

పరిశీలనకు వచ్చేనెలలో ప్రపంచ బ్యాంకు నిపుణుల రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

భారతదేశ తృతీయ ప్రణాళిక చివరి మూడు సంవత్సరాలకై ఎంత విదేశీద్రవ్యం అవసరం ఉంటుందో పరిశీలించడానికి వచ్చేనెలలో ప్రథమ భాగంలో ప్రపంచ బ్యాంకు ఉన్నతాధికారులతో కూడిన ఒక ఆర్థిక సంఘం రాజర్టు సెడోవ్ నాయకత్వాన ఢిల్లీకి రానున్నది.

మూడో ప్రణాళికకై 5 వేల మిలియన్ డాలర్లు (2500కోట్లు)విదేశీ ద్రవ్యం అవసరం ఉంటుందని ప్లానింగ్ కమి

బ్రిటిష్ గయానా భవిష్యత్తు

సాంత స్వాతంత్ర్యపు తేదీనిర్ణయాన్ని గూర్చిన తీర్మానం ఉపసంహరణ

న్యూయార్క్, ఫిబ్ర 23

బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం ఇవ్వడానికై తేదీ ని ర్ణయించుటకు బ్రిటిష్ ప్రభుత్వం మరియు బ్రిటిష్ గయానా ప్రభుత్వం సంప్రదింపుల ప్రారంభించాలని కోరే ఆఫ్రికా-ఆసియా రాజ్యాల తీర్మానము సమితి జనరల్ అసెంబ్లీ ట్రస్టీషిప్ కౌన్సిల్ లో ఉపసంహరింపబడింది.

ఈ తీర్మాన ప్రతిపాదకులలో ఒకరగు భారత ప్రతినిధి సి ఎస్ ఝా ప్రస్తుత బ్రిటిష్ గయానా పరిస్థితి సంప్రదింపులకు అనుగుణముగా లేదని అందువల్ల ఈ తీర్మానాన్ని తాము ఉపసంహరింప దలచినటుల చెప్పారు.

....

కొబ్బరి తోటలకువచ్చే చీడల నివారణ పద్ధతులు

బ్రిటిష్ నిపుణుని కృషి

లండన్, ఫిబ్రవరి 23

టోగోలెండ్ లో కొబ్బరి చెట్లకు వచ్చే చీడలనివారణ పద్ధతులనుగురించి ఐక్యరాజ్యసమితి తాలూకు ఆహార వ్యవసాయ సంస్థ తరపున ఎక్స్టర్ విశ్వవిద్యాలయం అధ్యాపకుడు డాక్టర్ డి. ఎమ్. డ్రింగ్ కృషి చేస్తున్నారు. ఈ చీడకు కారణం యింతవరకూ తెలియలేదు ఘనాలో కొన్ని తోటలకు కూడా వస్తున్నది ఆకులు ఎండిపోతవి, కాయలు పడవు. చీడకుకారణ మనతగిన క్రిముల జాడ ఇంతవరకూ తెలియలేదు. మలయా నుంచి పొట్టి కొబ్బరి మొక్కలనుతెప్పించి వాటారు చీడ తగలలేదు. కాని బాగా పెరగలేదు- అందుకని టోగోలెండ్ జాతి మొక్కలతో మలయా జాతి మొక్కలకు డాక్టరు డ్రింగ్ "అంటుకట్టి" ప్రయోగాలు చేస్తున్నారు. యింకా కొంతమంది నిపుణులను కూడా యీ ప్రయోగాల సందర్భములో ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ పంపిస్తున్నది.

...—

భారతదేశంలో 3వ జనరల్ ఎన్నికలు

భారతీయ వార్తా సమీక్షా చిత్రం

బొంబాయి, ఫిబ్రవరి 23

నేడు విడుదలైన భారతీయవార్తా సమీక్షా చిత్రములో దేశములో 3వ సాధారణ ఎన్నికల సందర్భముగా పశ్చిమ బెంగాలుకు చెందిన గ్రామనియోజకవర్గాలలో పోలింగు దృశ్యాలు ఉన్నాయి.

ఇటీవల ఆసియాకు చెందిన విద్యా విషయక సమస్యలు చర్చించడానికి ప్రపంచ వైజ్ఞానిక సంస్థ న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన గోష్ఠి, బీహారులోని జమాల్ పూర్ రైల్వే వర్క్షాపు శతాబ్దోత్సవాలు, కలకత్తాలో జరిగిన బాలల కళాప్రదర్శన, బొంబాయిలో జరిగిన మహారాష్ట్ర కళా ప్రదర్శన న్యూఢిల్లీలో జరిగిన నిరాలా కవి జయంత్యుత్సవాల వంటి కొన్ని ఆసక్తికరమైన అంశాలుకూడా ఇందులో చేర్చారు.

జబ్బల్ పూర్ లో జరిగిన జాతీయ ఆటల పోటీల దృశ్యాలు కూడా ఇందులో ఉన్నాయి.

శాశ్వత యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును, ఉత్సాహాన్నికలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

4 వ వారము

నేడు, రేపు

ఉ॥ 11-00 గం॥

ప్రత్యేక ఆటలు:

ఏ. వి. ఎమ్స్:

భూ కైలాస్

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, జమున, ఇ వి. సరోజ.

ప్రభాత్ - హైదరాబాద్

(Bahar)

ప్లవ సం॥ మాఘ బ॥ పంచమి పూర్తి చిత్త రా 7-5 రా వ 1-12 మొ: 2-57 వరకు శాలివాహన శకము: 5-12-1883 24-2-1962 శనివారము

"మైత్రిం బోధించెడు ధర్మము ధాత్రి దివిజులకు లేదు దాని నడపినం బుత్రా యే కర్మంబు పవిత్రత యును వలవ దది వివేకము జేర్చున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

24 ఫిబ్రవరి 1962

శని వారము

ఎవరెస్టు శిఖరారోహణ

—○—○—

కొద్ది సంవత్సరాల క్రిందటి వరకును హిమాలయము లందలి ఎవరెస్టు శిఖరము అజేయమైనదిగా భావించబడినది. కాని 1958 వ సంవత్సరములో టెన్సింగ్ నార్కీ, హిల్లరీలు ఎవరెస్టు శిఖరాగ్రముపై విజయధ్వజమును యెగురవేయుటతో యిది సత్యము కాదని తేలిపోయినది. ఒకసారి విజయము లభించినంత మాత్రమున ఎవరెస్టును చిన్నచూపు చూచుటకు వీలులేదు; సామాన్యమైనదిగా భావించుటకు అవకాశములేదు. ఎవరెస్టు శిఖరరాజముతో మానవ శక్తికి యింకను నిరంతరమైన పోరాటము జరుగుచునే యున్నది. మానవుని కఠోరమైన కార్యదీక్షకు, సహనమునకు పర్వతారోహణ అగ్ని పరీక్ష వంటిది. అందులోను ఎవరెస్టు శిఖరారోహణము యింకను మిక్కిలి సాహసవంతమైన కృత్యమని చెప్పవలెను. మంచు కొండలలో, తనఅధికారములో, అధీనములో లేని వాతావరణ పరిస్థితులలో మానవుడు ప్రాణములను లెక్కచేయక ప్రకృతి అన్వేషణకు బయలుదేరుట అద్భుతమైన కార్యము. క్లిష్టమైన, ప్రమాదభరితమైన పర్వతారోహణను ఒక క్రీడగా భావించి ఆనందమును పొందుచుండుట వలన మానసికముగ పర్వతారోహకులకు కొంత శ్రమ తగ్గుచున్నదని చెప్పవచ్చును.

ప్రథమ పర్యాయముగ 1958 మేనెలలో ఎవరెస్టు శిఖరముపై విజయమును సాధించిన తరువాత తిరిగి ఎవరెస్టును అధిరోహించుటకు అనేకులు ప్రయత్నములను కొనసాగించుచున్నారు. 1960 వ సంవత్సరములో భారత పర్వతారోహకుల బృందమొకటి ఎవరెస్టు శిఖరారోహణకు ప్రయత్నించినది. ఈ బృందములో దాదాపు గ అందరును మన సైనిక శాఖలకు చెందినవారే, కాని యీ ప్రయత్నము సఫలము కాలేక పోయినది. ఈ జట్టులోని వారు 28 వేల మూడునూర్ల అడుగుల యెత్తువరకు యెక్కిన తరువాత వాతావరణ పరిస్థితులు అనుకూలించనందున వెనుకకు తిరిగి రావలసి వచ్చినది. ఇప్పుడు మేజర్ జాన్ డయాస్ నాయకత్వమున ద్వితీయ భారత బృందము ఎవరెస్టు శిఖరారోహణకు బయలు దేరినది. ఈ రెండవ బృందములోని వారుకూడ మన సైనిక బలాలకు చెందినవారే. ఈ పర్వతారోహక దళానికి ఆగ్థార్ కే అను పర్వతారోహణ ప్రవీణుడు, అనుభవజ్ఞుడు, షెర్పా సహాయకుడుగా పని చేయుట ప్రత్యేక విశేషము. ఆంగ్ థార్ కే పర్వతారోహణలో ప్రపంచ ప్రఖ్యాతుడైన టెన్సింగ్ నార్కీ తరువాత పేర్కొనదగిన ఉత్తమ పర్వతారోహకుడు. అన్న పూర్ణ మొదటి శిఖరమును విజయవంతముగ అధిరోహించిన ఫ్రెంచి పర్వతారోహక దళానికి ఆంగ్ థార్ కే చేసిన సహాయము అనల్పమైనది. ఈసారి మన పర్వతారోహక బృందము యిదివరలోవలెగాక కొంచెము ముందుగానే బయలు దేరినది. తిరిగి వర్షఋతుపవనాలు ప్రారంభము కాకముందే యీసాహసయాత్రను విజయవంతముగ పూర్తి చేయ నుద్దేశ్యముతో యింత ముందుగా బయలుదేరిన దని చెప్పవచ్చును. ఈ పర్వతారోహక బృందానికి సహాయకారిగా ఆలిండియా రేడియో వారు వాతావరణ విశేషాలను ప్రసారము చేయుటకు నిర్ణయించినారు. ఇది పర్వతారోహకులకు మిక్కిలి ప్రయోజనకరముగా నుండగలదు. భారతప్రజలందరితోపాటు యీ బృందానికి మేము మాశుభాకాంక్షలను అందజేయుచున్నాము.

మనకు స్వాతంత్ర్యము లభించిన తరువాత పర్వతారోహణకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత లభించినది. ప్రభుత్వ ప్రోత్సాహముతో పర్వతారోహకులకు శిక్షణ నిచ్చుటకు శిక్షణకేంద్రము గూడ నిర్వహించబడుచున్నది. హిమాలయ పర్వత ప్రాంతాల యందు మన దేశ అవసరాల దృష్ట్యా యిట్టి శిక్షణసంస్థల అవశ్యకత యినుమడించుచున్నది. ఇట్టి శిక్షణ సంస్థలు యింకను స్థాపించబడి ఉత్సాహవంతులైనవారు పర్వతారోహణలో తగిన ప్రావీణ్యమును సంపాదించుటకు ముందుకు రాగలరని ఆశించుచున్నాము.

——

పార్టీలు అనుసరించే ప్రచార పద్ధతులు

కేంద్ర హోం మంత్రాంగం పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్ర 23

ఈ ఎన్నికలలో వివిధ పార్టీలుతమతమ అభ్యర్థుల ప్రచారానికై అనుసరిస్తున్న పద్ధతుల భారత ప్రభుత్వం పరిశీలించుటకు పూనుకున్నది. ప్రజల ఆలోచనా ధోరణుల పరిశీలించుటయే ప్రభుత్వ ఉద్దేశ్యమై ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఇంజీరు కుగాను రాజకీయపార్టీలు ఈ ఎన్నికలలో అచ్చువేసిన పోస్టర్లు కరపత్రాలు యితర ప్రచార సామగ్రిని సేకరిస్తున్నది.

ప్రజాస్వామ్యవ్యవస్థ పనిచేసేతీరు ఎన్నికలు కల్పించుతున్న జాగృతిప్రజల ఆలోచనా ధోరణిని గమనించడమే ప్రభుత్వంయొక్క యీ సంకల్పానికి కారణమని హోం మంత్రాంగపు ఒక ప్రకటనలో తెలియచేయబడినది

.....

దక్షిణ భారత దేశంలో సెలవు దినం

బొంబాయి, ఫిబ్రవరి 23

ఈ వారాంతములో విడుదలకానున్న "దక్షిణ భారత దేశములో సెలవు దినము" అనే ఫిల్మ్స్ శాఖ డాక్యుమెంటరీ చిత్రములో భారత దేశ దక్షిణ ప్రాంతాలలోని పర్వత కేంద్రాల ప్రకృతి శోభను వ్యక్తీకరించారు

దక్షిణాదినిగల పర్వతకేంద్రాలలో ప్రయాణిస్తూ ఒక సెలవు దినము గడపడము యాత్రికులకు ఒక వంక ప్రోత్సాహకరముగానూ మరొకవంక ఆసక్తికరముగానూ ఉంటుంది. వారికి ఉదకమండలములో జరిగే కుక్కల ప్రదర్శన, కొడైకెనాల్ సరోవరంలో బోటు షికారువంటి ఆకర్షణలుకూడా ఉంటాయి.

ఈస్టుమన్ రంగులో తీసిన యీవర్ణ చిత్రములో దక్షిణాది పర్వత ప్రాంతాల ప్రజల జీవితాన్ని వ్యక్తీకరించే కొన్ని దృశ్యాలుకూడా చేర్చారు.

కాంగ్రెసు అభ్యర్థులకు విజయం చేకూర్చండి

మలక్ పేట సభలో రాష్ట్ర మంత్రి శ్రీ మందుముల ప్రభృతుల విజ్ఞప్తి

హైద్రాబాద్, ఫిబ్రవరి 23

హైద్రాబాదులో మజ్లిస్ యిత్తెహాదుల్ ముస్లిమిన్ సంస్థకు బాగా బలమున్నదని చెప్పబడే ఏ అసెంబ్లీ నియోజకవర్గాలలోను కాంగ్రెసు ప్రచారకులు తమఎన్నికలప్రచారాన్ని చురుకుగాను, తీవ్రంగాను సాగిస్తున్నారు. ఈ ప్రచారం నిర్విరామంగా కొనసాగించబడుచున్నది.

హైద్రాబాదు పార్లమెంటుస్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి డా॥ జి. ఎస్. మేల్కోటే, పత్తర్ గట్టి అసెంబ్లీ నియోజకవర్గములో పోటీ చేస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ప్రత్యర్థులు చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని, సవాళ్ళను యెదుర్కొని వాటికి జవాబు చెప్పుటకు రోజూ సభలు సమావేశాలు జరిపి తద్వారా ఓటర్లకు వాస్తవ విషయాలను తెలిపి కాంగ్రెసు దేశానికి ప్రజలకు చేసిన సేవను సాధించిన విజయాలను వివరించి ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు చేయుట ద్వారా సంస్థకు తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేస్తున్నారు.

పత్తర్ గట్టి నియోజక వర్గములో కాను పార్లమెంటు అభ్యర్థి డా॥ మేల్కోటే గత 15 రోజులుగా పర్యటన జరిపి రోజూ అక్కడి ఓటర్లను కలుసుకోవటం జరుగుతోందని నియోజకవర్గ వాతావరణం కాంగ్రెస్ కు అనుకూలముగావుందనిరాష్ట్రసంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం నిన్న విలేఖరులకుతెలియచేశారు. మొన్న రాత్రి మలక్ పేటలో కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన సభలో పాల్గొన్న ఉపన్యాసకులు మజ్లిస్ సంస్థ అనుసరిస్తున్న విధానాలను దాని ఆశయాలను నిశితంగా విమర్శించి ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు చేసి కాంగ్రెసు సంస్థను బలపర్చవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సభలో రాష్ట్ర స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ మందుములనరసింగరావు దేశ ప్రజల అభ్యున్నతికయి కృషి చేయు కాంగ్రెసుసంస్థ చరిత్రను గురించి యీ యెన్నికలలో ఇక్కడ పార్లమెంటుకు సంస్థ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి డా॥ మేల్కోటేను అసెంబ్లీ కాంగ్రెసును బలపర్చవలసిందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డా॥ మేల్కోటే యీ నియోజక వర్గ ప్రజలకు చేసిన సేవను ఆయన వివరించారు.

——

ఉస్మానియా వేసవి తరగతులకు అమెరికన్ ప్రొఫెసర్

స్వీట్ బ్రయర్, ఫిబ్ర 23

స్వీట్ బ్రయర్ (వర్జినియా) కాలేజీలో ఆర్థికశాస్త్ర, పరిపాలన శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ మిలాన్ ఇ. హెపాలా ఉస్మానియా యూనివర్సిటీలో భారతీయ నాగరికత గురించి జరిగే వేసవి తరగతులకు వస్తారు.

డాక్టర్ హెపాలా ప్రస్తుతం తన కాలేజీ ఉద్యోగంలో సెలవు పెట్టి ఉన్నారు. మిషిగన్ యూనివర్సిటీలో భారతీయ విషయాల అధ్యయనానికి సంబంధించిన మూడు ఇంటర్ డిసిప్లినలో ఒక దానికి మూలాధారకుడు ఈయనే.

గతసంవత్సరం ఆసియా చదువుల మీదజరిగిన అధ్యాపకులసెమినార్ లో చేరిన ఆర్థరు బ్రయర్ ప్రొఫెసర్లలో డాక్టర్ హెపాలా ఒకరు.

——

జమ్మూలో ప్రతిపక్షాల కార్యకర్తల అరెస్టు

జమ్మూ, ఫిబ్రవరి 23

ప్రజాపరిషత్తుతోసహా మరికొన్ని ప్రతిపక్షాల కార్యకర్తలు దాదాపు 60 మంది పూంచ్ మరియు మాండీలలో అరెస్టు చేయబడినటుల జమ్మూలోని ప్రజాపరిషత్తు కేంద్ర కార్యాలయం వారు తెలుపుతున్నారు. అరెస్టు చేయబడినవారిలో చాలామంది ప్రతిపక్ష అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్లు ఎన్నికల ప్రచార సందర్భంగా వీరు శాంతిభద్రతలకు భంగం కల్గించారని ఆరోపించబడింది.

—...

ఆఫ్రికాలో అంధత్వ నివారణ

బ్రిటిష్ నిపుణుల కృషి

న్యూఢిల్లీ, ఫిబ్ర 23

ఉత్తర రొహిడీషియాలో ఆఫ్రికన్ పిల్లలు చాలా ఎక్కువమంది గుడ్డివారవుతున్నారు. అందుకు కారణాలను పరిశీలించి నివారణోపాయాలను కనిపెట్టేందుకు బ్రిటన్ నుంచి కొంతమంది వైద్యనిపుణులు వెళ్ళనున్నారు ఈ జట్టుకు లండన్ లోని సెయింట్ థామస్ హాస్పిటల్ నేత్ర చికిత్సా నిపుణుడు డాక్టరు బెంజమిన్ జాన్ నాయకుడు. అంధత్వ నివారణకు కృషిచేసే రాయల్ కామన్వెల్త్ సంఘం పా 15,000ల ఖర్చుతో యీ నిపుణులను పంపిస్తున్నది.

దక్షిణ వజీరిస్తాన్ లో ఘర్షణ

పదిమంది మృతి, 7 గురికి గాయాలు

కరాచి, ఫిబ్ర 23

దక్షిణ వజీరిస్తాన్ లో రెండుతెగల మధ్య జరిగిన తీవ్రమైన ఘర్షణలో తుపాకిగుండ్లు తగిలి పదిమంది చనిపోయారు. 7 గురు గాయపడినారు.

ఒకరంటె భూమిపై చెలరేగిన వివాదం రెండుతెగలమధ్య కాల్పులకు దారితీసినది. సాలిమ్ఖేల్ మసూద్ వర్గంలో ఏడుగురు చనిపోయారట ముగ్గురు గాయపడినారట. రహమాన్ ఖేల్ మసూద్ వర్గంలో ముగ్గురు చనిపోయారట, నల్గురు గాయపడినారట. మూడవవర్గంవారు జోక్యం కల్పించుకోవడంవల్ల ఈ ఘర్షణ ముగిసింది.

...—

మాధవరం గ్రామంలో ముఠాల తగాదాలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 23

కడపజిల్లా మాధవరం గ్రామంలో వున్న రెండు ముఠా వైషమ్యాలు కారణముగా మొన్నసంభవించినతగాదాలో ఉభయులు జరుపుకొన్న కాల్పులవల్ల తగాదాలో యే సంబంధంలేని వంగలమ్మ అనే స్త్రీ మరణించింది. మరోయిద్దరు గాయాలకు గురి అయినారు. రామచంద్రారెడ్డి అనేవానిపై ప్రత్యర్థులు ఎదిరిముఠావారు తుపాకులు గురిపెట్టి కాల్పులు సాగించ ప్రయత్నించగా అకస్మాత్తుగా తుపాకిగుండ్లు వంగలమ్మకు తగిలాయని యిక్కడికి అందినవార్తలలో తెలుపబడినది. ఈ సమాచారం అందగానే పోలీసు అధికారులు సంఘటన జరిగిన చావుకువెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు.

—...

రైలు ప్రమాదంలో మృతులసంఖ్య 28 మాత్రమే

టోగోటా, ఫిబ్ర 23

పశ్చిమ కొలంబియాలో కాలీ మరియు బునలెంచురాలమధ్య నడుచు రైళ్ళు ఢీకొనడంవల్ల 28 మంది ప్రయాణీకులు మరణించారు 50 మందికిపైగా గాయపడ్డారని కొలంబియా రైల్ రోడ్సువారు తెలియజేశారు.

అంతకుపూర్వము అందిన వార్తల ప్రకారము ఈ రైలు ప్రమాదంలో వందమంది చనిపోయినట్లు వార్తలు వెలువడినవి.

పడిపోయిన రైలుడబ్బాలనుండి శవాలను తీస్తున్నారు. ఇంతవరకు 7 శవాలు గుర్తించబడినవి.

.....

కృష్ణమీనన్ పై చెలరేగుతున్న వ్యతిరేకత

నెహ్రూను ప్రత్యక్షంగా సాధించలేని వారిదేనని శ్రీ టి. టి. కె.

కంజీవరం, ఫిబ్ర 23

ప్రధాని నెహ్రూ దేశీయ మరియు విదేశాంగ విధానాల విమర్శించడానికి ధైర్యంలేని వాళ్ళంతా ఉత్తర బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నవి. కె. కృష్ణమీనన్ పై తమఅక్కసు తీర్చుకుటున్నారని శ్రీ టి. టి. కృష్ణమాచారి ఎం.పి, గతరాత్రి యిక్కడ పేర్కొన్నారు. కృష్ణమీనన్ కు ప్రతిపక్షపోటి తీవ్రంగాఉన్నదని అన్నారువీరు.

ఇక్కడ ఒకఎన్నికల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమాచారి స్వార్థశక్తులన్నీ ఒకప్పుడుకాంగ్రెసునుతోపంతో వదలివేసిన సి. రాజగోపాలాచారి చుట్టు చేరినవని నెహ్రూకు వ్యతిరేకముగా తలెత్తుతున్నవని అన్నారు.

తాము ఈఎన్నికల్లోపోటిలేకుండా గెలువకపోతే, కృష్ణమీనన్ పైఇప్పుడు చెలరేగినవ్యతిరేకతలోసగభాగమైనా తాముతట్టుకోవలసి వచ్చేదనికృష్ణమాచారి అన్నారు.

.....

కోస్గిలో టస్సర్ సీడ్ సహకార కేంద్రం ఏర్పాటు

హైదరాబాదు, ఫిబ్ర 23

కోస్గి గ్రామములో టస్సర్ సీడ్ సప్లయి డిమాన్ స్ట్రేషన్ సెంటర్ కు తెలంగాణ ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డి యీనెల 16న ప్రారంభోత్సవము చేశారు.

భవిష్యత్తు ప్రజాస్వామ్యానిదే

రాబర్టు కెనెడీ అభిభాషణ

కరాచి, ఫిబ్ర 23

అమెరికా న్యాయ శాఖ మంత్రి (అటార్నీ జనరల్) రాబర్టు కెనెడీ ఇక్కడ మాట్లాడుతూ భవిష్యత్తు ప్రజాస్వామ్యానిదేనన్న గుర్తింపు యువజనులలో ఎక్కువగా కనపడుతున్నదన్నారు.

కరాచీలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాబర్టు కెనెడీ తాను జపాను, ఇండోనీషియా, తాయిలెండులలో ప్రజాసామ్యానికి గల అవకాశాలను చూచినప్పుడు తనకు భవిష్యత్తును గురించి మంచి ఆశాభావం కల్గిందన్నారాయన. ఆయన కరాచీలో కొంచెంసేపు ఆగిన సందర్భంలో ఈ పత్రికా గోష్ఠి జరిగింది.

నాకు చాల ప్రోత్సాహకరంగా కనపించింది. భవిష్యత్తు ప్రజాస్వామ్యానిదేనన్న గుర్తింపు యువజనులలో ఎక్కువగా కనపడుతున్నది. ఇది నిజమైన విప్లవం, అనగా ఉన్నదాన్ని ఉన్నట్టు అంగీకరించటం జరగదన్న మాట. మనం అభివృద్ధికోసం ప్రయత్నిస్తూనే ఉంటామన్నమాట. ఎందుకంటే దేశప్రజల భావాలను, పనులను కంటోలుచేస్తూ ఇతర దేశాలను సైతం కంటోలు చేయజూచే విధానము విఫలమై పోతున్నది అన్నారు శ్రీ రాబర్టు కెనెడీ.

యువకులలో జ్ఞానతృష్ణపెచ్చుగా కనపడింది. అమెరికాపట్ల వారిలో సన్నిహిత సుహృద్భావం కనపడుతున్నది అన్నారు శ్రీ కెనెడీ. తాను వెళ్ళిన ప్రతిచోటా యువకులు అమెరికానుగురించి ప్రపంచవ్యవహారాలలో దానివైఖరిని గురించి ప్రశ్నలడిగారని ఆయన చెప్పారు.

"ఇది చాల ఆరోగ్య ప్రదమైన సూచన అని నా ఉద్దేశం" అన్నారాయన,

శ్రీ రాబర్టు కెనెడీ ఒకప్రశ్నకు జవాబుచెబుతూ పశ్చిమ ఇరియన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదనీ దీనికి సంబంధించిన ఉభయ పక్షాలు(ఇండోనీషియా-నెదర్లెండ్సు) కలిసి చర్చించుకొని శాంతియుత పరిష్కారాన్ని కుదుర్చుకొనగలవనీ ఆశాభావం వెలిబుచ్చారు.

వియత్నామ్ రిపబ్లిక్ గురించి అడిగిన ప్రశ్నకు జవాబుచెబుతూ అక్కడి పరిస్థితి మెరుగవుతున్నదన్నారు, "దక్షిణవియత్నామ్ లో మనం విజయము సాధించబోతున్నాము. అంతవరకూ అమెరికా ఇక్కడ ఉంటుం" దన్నారాయన.

పత్రికల వారడిగిన ఇతరప్రశ్నలకు జవాబుచెబుతూ కాశ్మీర్ సమస్యమీద తాను ఎక్కువర్టు కాదనీ ఇక్కడున్న ఈకాసేపట్లో అక్కడి సంగతులన్నీ తెలిసినవానిలాగా మాట్లాడటం తనకు ఇష్టంలేదనీ అన్నారు. తాను, తన అన్న ప్రెసిడెంటు కెనెడి 19 1 లో (అప్పుడు కాంగ్రెస్ మన్ కెనెడి) పాకిస్తాన్ వచ్చామనీ, అప్పుడు ఇక్కడ కాశ్మీర్ గురించి చాల ఆసక్తి ఉన్నట్లు గుర్తించామనీ అన్నారు. అయితే ఇప్పుడు ఆవిషయంమీద చర్చలలో దిగటానికి ఆయన నిరాకరించారు. ఈ విషయంలో "అమెరికా తరపున మాట్లాడటానికి తగినవ్యక్తి ప్రెసిడెంటు కెనెడి మాత్రమే" నన్నారాయన.

——

హాంబర్గుకు తుఫాన్ వల్ల కలిగిన నష్టం

ఇంకాపలువురి జాడతెలియనిస్థితి

హాంబర్గు, ఫిబ్రవరి 23

గత వారాంతంలో జరిగిన సమ్మె మరియు వరదలలో చనిపోయినవారి దేహాలు 298ఇప్పటివరకు దొరికాయి, మరో 250 మంది జాడ కాన్పించడం లేదు. కొద్దిరోజులలో మరికొన్ని శవాలుగూడా లభించగలవని తలచబడుతున్నది.

ఇంకా వరదనీట మునిగి ఉన్న ఇండ్లలో శవాలు దొరకవచ్చుననిఅనుమానముగా ఉన్నది. అయితే యీ ఇండ్లను పరిశీలించుటకు వరదనీటివల్ల వీలుకలుగడం లేదు. ఇంకా పట్టణములోని 50 వేల చదరపు మీటర్ల స్థలం నీటమునిగి ఉన్నది. నీరు గడ్డకట్టే కాలం త్వరలో ప్రారంభంకానున్నది. కావున పునరుద్ధరణ పనులను యీలోగానే ముగించుటకు అధికారులు పూనుకుంటున్నారు. దాదాపు పదివేల తుఫాను బాధితులకు శాశ్వాలిక వసతి కల్పించబడింది.

...—

మునిసిపాలిటీల అప్పుదరఖాస్తులు

హైద్రాబాదు, ఫిబ్ర 23

విజయవాడలోని శాలువగట్లపై పార్కులు, రోడ్లునిర్మించి వాటిని అభివృద్ధిచేయుటకు రాష్ట్ర ప్రతినిధులనుంచి రూ- 82వేలు ఋణము ఇవ్వవలసిందని విజయవాడ మున్సిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పు దరఖాస్తు పెట్టింది. భువనగిరిలో దుకాణాలు నిర్మించుటకు రూ- 25వేలు అప్పు మంజూరు చేయవలసిందని భువనగిరి మున్సిపాలిటీ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. మార్కెట్ భవనం నిర్మించుటకు రూ. 10వేలు అప్పుయివ్వవలసిందని పర్గి మున్సిపాలిటీ ప్రభుత్వానికి అప్పుదరఖాస్తు పెట్టింది.

ప్లానింగ్ను కొందరు వ్యతిరేకిస్తుండటానికి కారణం

స్వార్థపరుల గుత్తాధికారానికి భంగం కలుగనుండటమేనని శ్రీ కృష్ణమీనన్

బొంబాయి, ఫిబ్ర 23

సమాజంలో కొద్దిమంది చేతుల్లో ఆర్థికాధికారం కేంద్రీకరింపబడి ఉండటము నష్టకరమని కేంద్రరక్షణ మంత్రి కృష్ణమీనన్ ఇక్కడ తెలిపారు. ఉత్తర బొంబాయిలో ఒక ఎన్నికల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ స్వాతంత్ర్యంవల్ల లభించిన ప్రయోజనాల ఆధారంగా క్రమబద్ధమైన పద్ధతుల్లో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించవలెనని ఈవిధంగానే సోషలిజం స్థాపన సాధ్యం కాగలదని అభిప్రాయపడినారు.

ప్లానింగ్ కొద్దిమంది చేతుల్లో గల గుత్తాధికారాన్ని నిర్మూలింప గలుగుకావునే ప్రభుత్వ విభాగాలను విమర్శించేవారు ప్లానింగ్ను వ్యతిరేకించేవారు పెరుగుతున్నారని శ్రీ మీనన్ అన్నారు. ప్రజాస్వామిక సోషలిజం స్థాపనకు ప్లానింగ్ అవసరమని చెప్పారు సోషలిజాన్ని ప్రజాస్వామిక పద్ధతులలోనే సాధించాలన్నారు.

——

డా॥ ఎ. రామస్వామి మొదలియార్ కు రాజాజీ ఆహ్వానం

స్వతంత్రపార్టీ నాయకత్వ స్వీకరణకు

కంజీవరం, ఫిబ్ర 23

స్వతంత్రపార్టీ నాయకత్వం నిర్వహించుటకు రావలసిందని శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులవారు డా॥ ఆర్కాట్ రామస్వామి మొదలియార్ ను ఆహ్వానించారు.

స్వతంత్రపార్టీ తన తరువాతకూడ యిదేవిధంగా పని చేయాలని ఆశిస్తున్నామని అన్నారాయన. ఈ పార్టీ నాయకత్వం అనుభవంలేని యువకులకు కట్టబెట్టడానికి తాము ఇష్టపడమని, వయోవృద్ధుడు అనుభవ సంపన్నుడు అయిన వ్యక్తి చేతిలో దీనిబరువు బాధ్యతలు ఉంచ సంకల్పించామని ఈ కారణాన పార్టీనాయకత్వ బాధ్యతను వహించవలసిందని డా॥ రామస్వామి మొదలియార్ ను కోరుతున్నామని శ్రీ రాజగోపాలాచార్యుల వారు చెప్పారు.

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులతో పోటీచేస్తున్న అభ్యర్థులను బలపరచవలసిందని ఈ ఇద్దరు నాయకులు ఇక్కడ జరిగిన ఎన్నికల సభలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

...—

అంకారా నగరంలో ప్రశాంతత

టర్కీ సైన్యం నుండి అవాంఛనీయుల ఏరివేత

అంకారా, ఫిబ్ర 23

సైనిక తిరుగుబాటు జరగకుండా ముందుగానే జాగ్రత్తపడి టర్కీ అధ్యక్షుడు కమాల్ గుర్సెల్ సైనికదళాలలో అవాంఛనీయమయిన వారి ఏరివేతకు ఉపక్రమించినందువలన అంకారాలో ప్రశాంతత ఏర్పడి ఉద్రిక్తతలు తగ్గాయి. దాదాపు 50 మంది సైనికాధికారులు అధ్యక్షుడు కమాల్ గుర్సెల్ ఉత్తర్వుల అనుసరించి నిర్బంధములోకి తీసుకోబడినారు. అరెస్టు చేయబడిన వారిలో మిలటరీఅకాడమీ కమాండెంటు కర్నల్ తలాయ్ అడ్మిర్ ఉన్నాడు.

1960 మేలోగూడా తిరుగుబాటు జరిగి అడ్నాన్ మెండెరెస్ ప్రభుత్వం పతనమై గుర్సెల్ అధికారంలోనికి వచ్చాడు

—...

బిహార్ లో నాల్గవ రోజు పోలింగు

రంగంలో 836 మంది అభ్యర్థులు

పాట్నా, ఫిబ్ర 23

బిహార్ రాష్ట్రంలో నేడు పోలింగు నాలుగవరోజు. ఈనాడు 76 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటింగుప్రారంభమయింది. ఈ నియోజకవర్గాలలోని మొత్తం ఓటర్లసంఖ్య 52512 10.

ఈ రోజు పోలింగు జరుగుతున్న 76 అసెంబ్లీ, 48 లోకసభ నియోజకవర్గాలలో 5795 పోలింగు స్టేషనులు ఏర్పరచబడినవి. ఈ నియోజకవర్గాల నుండి 836 గురు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసు 76 స్థానాలకు, స్వతంత్రపార్టీ 66 స్థానాలకు, పి.ఎస్.పి. 46 స్థానాలకు, సోషలిస్టులు 34 స్థానాలకు, కమ్యూనిస్టుపార్టీ 22స్థానాలకు, జ

యెల్లారెడ్డిలో అగ్నిప్రమాదం

బాలుని దుర్మరణం

హైదరాబాదు, ఫిబ్ర 23

బోధన్ సమీపంలోని యెల్లారెడ్డి గ్రామంలోని ఒకపూరిఇల్లు ఆకస్మికంగా పరశురామప్రీతి అయింది. ఈ ప్రమాదంలో చిక్కుకొన్న 6 ఏండ్లవయస్సు గలశంకరయ్యఅనే పిల్లవాడు మృత్యువుకుఆహుతిఅయినాడని తెలుస్తున్నది

...—

కలపను పటిష్ఠంచేసేయంత్రం

లండన్, ఫిబ్రవరి 23

బ్రిటన్‌లోని ప్రాట్ టిట్ బ్రదర్స్ లిమిటెడ్ కలపను పటిష్ఠంచేసే యంత్రమును భారత దేశంతో సహా చాలా దేశములకు సప్లయ్ చేసినది. ఇప్పుడు ఆ యంత్రమును ఇంకా అభివృద్ధి చేశారు. ఇంతవరకూ వాడుకలోఉన్న యంత్రంకంటే తక్కువ చోటు సరిపోతుంది. కొత్తయంత్రానికి- కలపకు సులభంగా నిప్పు అంటకుండా చేయడానికి కూడా ఉపయోగ పడుతుంది.

ఉపగ్రహాలతో తంతి తపాలా సౌకర్యాలు

లండన్, ఫిబ్రవరి 23

తంతి సౌకర్యాలలో ఉపగ్రహాలను వినియోగించడానికి వారన్ వాల్‌లోని గూన్‌హిల్ డేస్‌లో కేంద్రం నిర్మాణం పని దాదాపు పూర్తి అయినది. టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ వార్షిక విందులో బ్రిటన్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ రెజినాల్డు టెవిన్స్ యీసంగతిని ప్రకటించారు- ఇక ఇప్పుడు పరికరాలను అమర్చుతున్నారు. ఎయిరియల్ నెలకొల్పడం ఏప్రిల్‌లో పూర్తి అవుతుంది అమెరికా సహకారంతో బ్రిటన్ యీ ప్రయోగాలను జరపడానికి యీ కేంద్రమును బ్రిటిష్ పోస్టాఫీసు- అధికారులు నిర్మించారు. టెలివిజన్ సిగ్నల్స్‌ను నమోదు చేయడానికి వీలుగా బ్రిటన్‌లో ఇంకా కొన్ని కేంద్రాలతో తీగెలద్వారా యీ కేంద్రమును కలుపుతారు-

వ్యోమగామి జాన్ హెచ్. గ్లెన్

తొలి అమెరికన్ భూ ప్రదక్షిణలు చేయటానికి వ్యోమగామిగా 40 సంవత్సరాల ప్రాయపు జాన్ హెచ్ గ్లెన్ జూనియర్‌ని ఎందుకు ఎంచుకున్నదీ తెలుసుకోవటము సులభము.

ఉత్సాహము, పట్టుదల ఈస్వచ్ఛంద సేవకునకు ప్రావీణ్యము, అర్హత, సంకల్పబలము సమపాళ్ళ లోఉన్నవి అమెరికన్ అంతరిక్ష యాత్రికులకు ఉండవలసిన ప్రమాణము ఇదే.

బాల్యమునుంచి వైమానికయుగపు సవాలుకు ఉత్తేజితుడైన గ్లెన్ సాహసోపేతుడైన వైమానికుడుగా ప్రసిద్ధి పొందారు. ఆధునిక అంతరిక్ష శాస్త్రాన్ని తగినంతగా ఆకళింపు చేసుకొన్నవారాయన. వైమానికుడుగా ఆయన పరిపక్వత సాధించిన దశలో, అంతరిక్షములో భూ ప్రదక్షిణలుచేసే సంక్లిష్ట సాహసోపేత కార్యానికి తగిన శారీరక, మానసిక లక్షణాలుగలవ్యక్తి కోసము జరిగే అన్వేషణలో గ్లెన్ వరప్రసాదములా లభించారు.

ఏడుగురు అమెరికన్ వ్యోమగాములలో వయసులో పెద్దవారైనా, దీక్షాపరుడైన గ్లెన్ మంచి ఆరోగ్యవంతుడు. రోజూ ఉదయమే రెండుమైళ్లు పరుగెత్తుతుంటారు. అన్నిరకాల విమానాలు నడపటములో ఈయనకు గల గొప్ప అనుభవములో అత్యున్నత సాంకేతిక సామర్థ్యము సంతరించుకొన్నాడు. అత్యవసర పరిస్థితు లేర్పడిన పక్షములో వాటిని అధిగమించగలశక్తి ఈయనకున్నదనే విశ్వాసము సర్వత్రా కనుపిస్తున్నది.

సన్నగా ఉన్న కంద పుష్టిగల గ్లెన్ ఆసక్తి ఒక్క యంత్రానికే పరిమితమై ఉండలేదు. కుటుంబముపట్ల ఈయనకు అమిత శ్రద్ధ. ఇద్దరు పిల్లల తండ్రి ఈయన. ధార్మిక చింతగలవారుగ్లెన్. (ప్రెస్బిటేరియన్ చర్చికిచెందినవారు) వ్యోమగామిగా ఆయన గడించిన కీర్తికి ముఖ్యకారణము ఆయన సతీమణి అన్నా, పిల్లలు - జాన్ డేవిడ్, కెరోలిన్ అన్ తదితర్లు కుటుంబ సభ్యులు.

తొలి అమెరికన్ భూ ప్రదక్షిణ వ్యోమగామిగా ఈయన ఎన్నిక కావటముతో మహా సాహస కార్యానికి ఉపక్రమించబోతున్నానని గుర్తించినా, ఈ విషయము విస్తృత ప్రచారము జరిగినా, అతి నిరాడంబరంగా కనపడతారు గ్లెన్.

"నిజమైన తొలిఅమెరికన్ వ్యోమగామి కావటమనేది వ్యోమగాములమైన మాకు చాల తీవ్ర విషయము. ఎవరు మొదట, ఎవరు తరువాత అనే భావన రాకుండా చూడటానికే మేము ప్రయత్నిస్తున్నాము. చరిత్రలో గొప్ప ప్రాముఖ్యము వహించగల ఈ సమయములో మా భూమికల విషయములో మేము అదృష్టవంతులమని ఆనందపడుతున్నాము. ఇటువంటి గొప్ప సాహస కార్యాలలో పాల్గొనే అవకాశము మాలో ప్రతి ఒక్కరికీ లభిస్తుందని మా విశ్వాసము మొదటి యాత్ర ఎవరిది అనే దానికంటే ఇదే ముఖ్యము" అన్నారు గ్లెన్.

తన విజయాలుగాని, తన సహచరుల విజయాలుగాని నిజానికి, వ్యోమ విజయానికి మానవుని మహత్తర ప్రయత్నములో "మైలురాళ్ళు మాత్రమే నని మా భావన" అన్నారాయన.

ఈ మహత్తర కార్యానికి గ్లెన్‌కిగల అర్హత లేమిటి?

గ్లెన్ అమెరికా మధ్య పశ్చిమ రాష్ట్రమైన ఒహైయోలోని కేంబ్రిడ్జి అనే చిన్న బస్తీలో 192. జూలై 18న జన్మించాడు. 6 సంవత్సరాల ప్రాయంలోనే పైన తిరిగే విమానాలను చూస్తూ ఉంటే వాటిలో విహరించాలనే గట్టి కోర్కె జనించింది గ్లెన్‌కి.

చదువుకొనేటప్పుడు ఈ కోర్కె మరింత బలపడింది. ఒహైయోముస్కింగమా కాలేజీలో మూడేళ్ళు చదివిన తరువాత రెండవ ప్రపంచ యుద్ధంలో

కలియుగ పరశురాముని అరెస్టు

సంబల్‌పూర్, ఫిబ్రవరి 23

ఆటా విరా పోలిసుస్టేషన్‌ల క్రిందగల మూడు గ్రామాలలో దాదాపు తొమ్మిది మందిని హత్య చేశాడని చెప్పబడే బిర్జా చమార్ వయస్సు 30 సంవత్సరాలు నిన్న బారాపతర్ రిజర్వు అడవిలో అరెస్టు చేయబడినాడని తెలుస్తున్నది. ఈతను హత్య చేసిన వారిలో 8 మంది స్త్రీలు కలరు.

ఈతన్ని అరెస్టుచేసే సమయములో తాను కలియుగ పరశురాముణ్ణని శివుని ప్రీతి పరచడానికి మారుగురిని వధిస్తానని శపథము తీసుకున్నానని చెప్పాడు.

భారతదేశంలోని వస్త్రాల మిల్లులు

బ్రిటిష్ నిపుణుని పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

ఓల్డు హామ్‌లోని డ్రాన్స్ ఫీల్డు బ్రదర్స్ సంస్థ శాలూకు సాంకేతిక విభాగము ప్రతినిధి శ్రీ డేవిడ్ బ్రాడ్ బరీ వచ్చే 12 నెలలూ భారతదేశము, పాకిస్తాన్‌లలో నూలు మిల్లులనూ, వస్త్రాల మిల్లులనూ పరిశీలిస్తారు. వస్త్రాల మిల్లులకు ఉపయోగపడే యంత్రాలను డ్రాన్స్‌ఫీల్డునంస్థ సప్లయ్ చేస్తుంది. ఆ యంత్రాలున్న మిల్లులను పరిశీలించి ఇంకా బాగా పని చేయడానికి తగు సలహాలు చెబుతారు.

మెరైన్ దళాల పైలట్‌గా చేరాడు గ్లెన్. అప్పటి విమానాలను నడపటములో గ్లెన్ ప్రదర్శించిన విన్యాణం, పసిఫిక్‌లో తరువాత కొరియా లో ఆయన కనపరచిన సామర్థ్యము ఫలితముగా ఆయనకు అయిదు డిస్టింగ్విష్డు ఫ్లయింగ్ క్రాసులు 12 ఏయిర్ పతకాలు లభించినవి. యుద్ధానంతరము ఆయన ఉన్నత వైమానిక శిక్షణలో అధ్యాపకుడుగా పని చేశారు. కొత్త రకాల విమానాలు తయారుచేసే పథకాలకు బాగా తోడ్పడినారు. గ్లెన్ అమెరికన్ నౌకాదళ టెస్టు పైలట్ స్కూలు పట్టభద్రుడు. మేరీల్యాండ్ యూనివర్సిటీ తదితర పాఠశాలలలో ప్రత్యేక ఉన్నత శిక్షణ పొందారు. 1957 లో గ్లెన్ తొలిసారిగా ధ్వనిని మించిన వేగముతో లాస్ ఏంజలిస్ నుంచి న్యూయార్కుకు 3 గంటల 23 నిమిషాలలో జెట్ విమానాన్ని నడిపారు.

ప్రస్తుతము మెరైన్ దళాల లెఫ్టినెంట్ కర్నలుగా ఉన్న గ్లెన్‌కి వివిధ తకాల విమానాలను రకరకాల వాతావరణ స్థితిగతుల్లో నడపటంలో 5,000 గంటలకుపైగా అనుభవము ఉన్నది. నేడు తాను వ్యోమగామి కావటానికి ఇవే ముఖ్య కారణాలని ఆయన విశ్వాసము. "వ్యోమగామికి ముఖ్యముగా కావలసిన ఆత్మవిశ్వాసం అనుభవము ద్వారానే వస్తుంది...ప్రమాదకరమైన హఠాత్పరిణామాలలోకలిగే అనుభవము, మామూలు పరిస్థితుల్లో కలిగే అనుభవము కంటే విలువైనది" అంటారాయన.

1959 లో నాసా తాలూకు "ప్రాజెక్టు మెర్క్యురీ కార్యక్రమానికి జరిగిన ఎన్నికలో ఎంచుకోబడిన ఏడుగురిలో గ్లెన్ ఒకరు అప్పటినుంచి భూ ప్రదక్షిణలకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలలో గ్లెన్ కీలకపు వ్యక్తిగా పరిగణించబడినాడు. రెండేళ్ళపాటు జరిగిన కఠోర శిక్షణలో ఈయన విజయము సాధించారు. ఇంతకు ముందు ఆలన్ బి. షెపర్డు జూనియర్ కెప్టెన్ వర్జిల్ ఎల్. గ్రిసమ్ అంతరిక్షయానం చేసినప్పుడు గ్లెన్ వారిప్రత్యామ్నాయ అభ్యర్థిగా ఎంచుకోబడినారు.

ఏడూడి

నీవు కను మరుగై పోయి
విండుకొన్న దొక యేడు
నీవు కీర్తిశేషుడవై
జాపురు మన్న దొక యేడు

ఒంటి స్తంభం విరిగిందని
ఇంటి మొగురం కూలిందని
కంటికి మంటికి ఏకధారగా నీ
ఇంటిది వలపోస్తున్నా

సగం ప్రాణి నీవు విడిచిన
సాంఘిక నవల తెలంగాణది
సగానికి పోయిన, శాసనం వలె
సాహిత్య చరిత్ర కొక
తీరని లోటు

భార్యా పుత్రులకన్నా నీ
ప్రాణంకన్నా మానంకన్నా
గ్రంథాలయం ముఖ్య మని
కడు గొప్పగా చెప్పే వాడివే?

క్రొత్త క్రొత్త పుస్తకాలు
క్రొత్త క్రొత్త పత్రికలూ
కొట్టుల్లో నీకై చూస్తుంటే
కొనవేం మరి ఒక్కటైన

సభలూ సమావేశాలూ
వర్ధంతులూ జయంతులూ నీ
అంటు బానిన ఈ
జంట నగరాల్లో
ఎన్నెన్నో జరిగినవి కాని

పచ్చని బంగారు విగ్రహం
ప్రక్క నొక్క తోలు సంచీ
కలకల లాడే ఆ ముఖం
కనుపించలే దెంత వెదకినా

నీ పేరును శాశ్వతంగా
నిలుపాలని తలచాలని
నిక్కి చెప్పిన మేమంతా
నీరు గారి పోయినాము

జ్ఞాపకం వచ్చి నప్పుడల్లా
కలుక్కు మంటుంది మనసు
మరపు అనే మిత్రు డొకడు
మరీ నన్నిహతు డౌతున్నాడు

దేశోద్ధారక గ్రంథమాల
దేశోద్ధారక గ్రంథాలయం
యశోదమ్మతో పాటు
అనాథలైన ఏడూడిది.

"ఒక మిత్రుడు"

(శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి గారు దివంగతులై నేటికి ఒక సంవత్సరమైంది. ఈ సందర్భంగా వారికి ఒక మిత్రుడు సమర్పించిన బాష్పాంజలి.)

—...

హిందీ ప్రచారక విద్యాలయములు

హైదరాబాదు, ఫిబ్రవరి 23

దక్షిణ భారత హిందీప్రచారసభ-విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య ఇట్లు ప్రకటించుచున్నారు:

హిందీ ప్రచారక విద్యాలయములు 1962 మే నెలనుండి ఏప్రిల్ 1963 వరకు చిత్తూరు, మద్రాస్, మైసూరులలోనడుపబడును విద్యార్థుల దరఖాస్తులనుబట్టి వారికాయా కేంద్రములు నిర్ణయింపబడును.

విద్యాలయములకు "రాష్ట్రభాషా విశారద" పరీక్షలో గాని తదితర సమాన శ్రేణి పరీక్షలో గాని ఉత్తీర్ణులయినవారు చేర్చుకొనబడుదురు. ఫిబ్రవరి 1962లో జరుపబడిన "విశారద- ఉత్తరార్థ" పరీక్షకు హాజరయిన వారుకూడ దరఖాస్తులు పంపుకొనవచ్చును. పరీక్షా ఫలితములు ప్రకటించిన పిమ్మట విద్యాలయములలో సీట్లు ఖాళీగావుంటే పై పరీక్షలో ఉత్తీర్ణులయిన వారు చేర్చుకొనబడుదురు.

ఇతర వివరములు, దరఖాస్తు ఫారము శిక్షామంత్రి, ద. భా. హిం. ప్ర. సభ, మద్రాస్, 17కు వ్రాసి పొందవలెను. దరఖాస్తులు 30-3-62వ తేదీలోగా పైచిరునామాకు చేరవలెను.

—

జెనీవాలో నిరాయుధీకరణ సమావేశం

వాషింగ్‌టన్, ఫిబ్ర 23

వచ్చేనెల జెనీవాలో 18 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం ప్రారంభమయ్యే అవకాశాలు తక్కువగా కన్పిస్తున్నాయి. శిఖరాగ్రస్థాయిలో యీ సమావేశాన్ని యేర్పాటు చేయడానికి యునైటెడ్ స్టేట్సు తన వ్యతిరేకతను ఇది వరకే తెలిపింది.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీసు

ఈ క్రిందివనులు నిర్వహించుటకుగాను రిజిస్టరు కాలిన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు మరియు పేరు పొందిన ఫరములనుండి సీలువేయబడిన టెండర్లు ఈ క్రింద పంతకము చేసిన వారిచే కోరబడుచున్నవి.

పని పేరు	టెండరు ఫారము వెల	ఎర్నెస్టు డిపాజిట్ (1% శాతము)	టెండరు ఖరీదు	టెండరు అంగీకరింపబడిన తేదీ
నెం. 3, కళ్యాణ్‌ఖాని. మంచిర్యాల వద్ద కోల్ స్క్రీనింగ్ ప్లాంటు నిర్మాణము.	రు. 4,59,000/-	రు. 4 590/-	రు. 10/-	టెండర్ అంగీకరింపబడిన తేదీ నుండి 18 నెలలు.

(1) టెండర్లు 20-3-1962 తేదీ సా॥ 5-00 గం. వరకు అంగీకరింపబడును.
(2) టెండర్లు 23-3-1962 తేదీ సా॥ 4-00 గం. తెరువబడును.
(3) క్వాలిటేటివ్ మరియు స్పెసిఫికేషన్లుగల టెండర్ ఫారములు, పే మాస్టర్, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P. O. వారి కార్యాలయమునుండి గాని లేక ఏజెంట్ కాండూర్ డివిజన్, ది సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ బెల్లంపల్లి P. O. వారి కార్యాలయము నుండిగాని లేక ది సింగరేణి కంపెని లిమిటెడ్ మెహర్ మంజిల్, ఖైరతాబాద్ P. O హైదరాబాద్ (4) వారి కార్యాలయమునుండిగాని కార్యాలయము పనివేయు రోజులలో ఉ॥ 8-00 గం. నుండి సా॥ 5-00 గం. వరకు 27-2-1962 తేదీ లోపుగా పైన పేర్కొనబడిన పైకమును చెల్లించి పొందగలరు.
(4) కోరబడిన పైకమును నగదులోగాని లేక గవర్నమెంటు సెక్యూరిటీలలోగాని, పే మాస్టర్ ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P. O. లేక ఏజెంట్ ది సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, కాండూర్ డివిజన్, బెల్లంపల్లి P. O. ల కార్యాలయములలో చెల్లించి అట్టి రసీదును టెండర్ తంతు జతపరచి పంపవలెను. రసీదు పంపని టెండర్లు అంగీకరింపబడవు.
(5) పొందిన టెండర్ దారు అగ్రిమెంటు బాండుమీద సంతకము చేసే సమయమున అంచనా వేయబడిన మొత్తములో 1% అదనపు డిపాజిట్ పైకం చెల్లించవలెను.
(6) పై పనిని యమ్ డి. యస్ యస్. ప్రకారము నిర్వహించవలెను.
(7) ఈ క్రింద సంతకముచేసిన వారు ఏ టెండరైనను పూర్తిగా గాని లేక కొంత భాగముగాని ఎట్టి కారణముల చూపక అంగీకరించే అధికారము లేక నిరాకరించే అధికారము కలిగియున్నారు.

జనరల్ మేనేజర్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ P. O. (ఆంధ్రప్రదేశ్)

నేడు ఉ॥ 8-15 గం॥ ప్రారంభం

లేడీస్ ఎంపోరియం

4-5-101, సుల్తాన్‌బజార్ క్రాస్, హైదరాబాద్.

నవీనభారత నారీమణులకు కొనుగోలు కేంద్రం.

నాచెలిటిస్, బహుమతి వస్తువులు, కట్లరి, టాయ్‌లెట్ వస్తువులు.

స్నేహితులు, పోషకులు, వ్యాపారస్తులు

ఈ పందర్భమున దర్శించవలసినదిగా ఆహ్వానించుచున్నాము

[A. A.]

ఉచితం

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్
కేస్టర్ ఆయిల్ చిన్నపైజు సీసాతో....

...మాయా టాయ్‌లెట్
సబ్బు గెస్టు సైజు బిళ్ళ.
(వైట్ స్టాక్స్ లాస్ట్)

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ వాడి కేశ శృంగారములోని సొగసుదనమును పొందండి.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

Shilpi S.O.M. 32 Tel

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం ఫిబ్రవరి 25

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ 7-30 "అమరవాణి" 7-45 మీరాపన్సే: ఖయాల్ హిందోళ్ 8-00 ఆం॥ వా॥ 8-15 హిం॥ వా॥ 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్ 8-35 సుబద్ధ సంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-00 "బచ్చోంకేలియే" 8-30 జయలక్ష్మి సంతానం 10-00 డాగర్ సోదరులు: హిందూస్థానీ గాత్ర సంగీతం 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము. 1-50 తెలుగు వార్తలు, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 2-10 ఉ॥ వా॥, 2-20 బాల వినోదం పిల్లల కార్యక్రమము 3-00 విజయవాడవలె 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" శివక్షేత్రయాత్రి సంగీత రూపకం రచన: దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి సంగీతం పి. విశ్వనాథం లలితసంగీత్ 7-00 తెలుగు వార్తలు, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 అమృత్‌సా ఘూడా నాటిక (హిందీ) రచన: రాధాకృష్ణ 8-00 చిత్రసీమ 8-30 మీరాపన్సె: ఖయాల్ పూరియా ధనశ్రీ 8-45 వజీద్ హుస్సేన్ ఖాన్ తబ్లా 9-00 ఆం॥ వా॥, 9-15 ఉ॥ వా॥, 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 మీరాపన్సే: ఖయాల్ బహార్ 10-00 వాద్యబృందం నిలయ విద్వాంసులు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-30 జయలక్ష్మి సంతానం 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, (7-30) ప్రసిద్ధ సంగీత మాగజైన్ కార్యక్రమము సమర్పణ: వింజమూరి వరదరాజ అయ్యంగార్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 పౌరులు- పరిపాలన అను శీర్షికకు సర్దార్ కె. ఎమ్. పణిక్కర్ ఆంగ్ల ప్రసంగమునకు తెలుగు: ఎస్. వి. శారద 9.30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం: నాళం వనజాగుప్త 8-00 ఆం॥ వా॥, 8-15 హిం॥ వా॥, 8-30 పాలవెల్లి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కె॥ వి. రెడ్డి: వయొలిన్ 1-00 లక్ష్మీశంకర్: పూరియా ధనశ్రీ 1-30 లలితసంగీతం: ఎ. వి. ప్రసాద్ 1-50 తెలుగు వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 తాన్సేన్ సంగీతం రూపకం రచన, నిర్వహణ: సత్య 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, నాగరకులు బుర్రకథ ప్రకటనలు, వాతావరణము 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. ఘంటాకర్ణుని చరిత్ర పురాణ కాలక్షేపం 7-30 కల్పలత- శ్రోతలు కోరిన పాటలు, 8-00 సంగీత కచేరి 9-00 ఆం॥ వా॥, 9-15 లలితసంగీతం: ఎ. వి. ప్రసాద్ 9-30 ఆంగ్లంలో 9-45 గాత్ర సంగీతము 10-00 కె॥ వి॥ రెడ్డి: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సంయుక్తముగా

10 వ వారం

రహత్ మహల్ (ముషీరాబాద్) & రీగల్ టాకీస్ (ఖైరతాబాద్)

శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు
పగలు 2-30 గం॥; రాత్రి 6-00; 9-30 గం॥.

సాహసోపేత స్వాతంత్ర్య సమరగాథ

ప్రథమంగా తెలుగు తెరపై చూచే సదవకాశం.

జగ్గయ్య సమర్పించు — జాగృతిచిత్ర వారి

పదండి ముందుకు

దర్శకుడు: వి. మధుసూదన్ రావు.

-: నటీనటులు :-

* జమున,
* జగ్గయ్య,
* గుమ్మడి,
* జి. వరలక్ష్మి,
* హేమలత,
* మాస్టర్ సురేష్ మొ॥

—వాణి రిలీజ్.

6వ సంయుక్త వారం!
లైట్ ఆఫ్ ఏషియా ఫిల్మ్స్:

మాయ

తా॥ దేవానంద్, మాలా సిన్హా, జయంత్, లలితా పావర్, ముబారక్, ఆగ, సుందర్, హెలెన్.

ప్రఖ్యాత స్పానిష్ నృత్యతార మరియా అంగీలిక.

నిర్మాత, దర్శకుడు: డి. డి. కాశ్యప్.

సంగీతం: సలీల్ చౌదరి.

లిబర్టీ హైదరాబాద్. ప్రకాష్ మంగల్‌హాట్

మినర్వా సికింద్రాబాద్

అన్నిథియేటర్లలోను ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

—రూపం పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం

అసమానమైన చక్కని కుటుంబ గాథ.
పద్మిని పిక్చర్స్‌వారి:

గాలిమేడలు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, రమణారెడ్డి, బాలసరస్వతి, నాగయ్య, రాజనాల, రమాదేవి, జయంతి, ఎమ్. వి. రాజమ్మ.

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు

సంగీతం: టి. జి. లింగప్ప

ప్రభాత్ - హైదరాబాద్.
అలంకార్ - సికింద్రాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30

రామా వరంగల్ — మోహన్ నిజామాబాద్

—విజయ రిలీజ్.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు - నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

సూపర్ పిక్చర్స్ వారి

ఉమర్ ఖైద్

తా॥ హెలెన్, షేక్ ముక్తార్, హీరాలాల్, సుధీర్, సులోచన, నజీమా.

నిర్మాత దర్శకులు: అస్సెఇరాని సంగీతం: ఎక్ బాల్ ఖురేషి (హైదరాబాద్)

జమ్రుద్ మహల్

హైదరాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30; 3-30; 6-30; 9-30 గం॥

25-2-62 (ఆదివారం) మ్యాట్నీతో విడుదల

దర్జనులు అపకారం చేసినా సజ్జనులకు ఉపకారమే బాటని చాటిచెప్పే చక్కని కథ.

సారణీ వారి:

మహాకవి కాళిదాసు

దర్శకత్వం: కె. కామేశ్వరరావు, బి. ఏ.

తా॥ నాగేశ్వరరావు, యస్. వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, రాజసులోచన

రాజేశ్వర్ సికింద్రాబాద్

3 ఆటలు: 2-30, 6-00, 9-30. గం.

—నవయుగ రిలీజ్.

నేడే చూడండి!

ఆంధ్ర రాజధాని హైద్రాబాద్ నగరములో ఒక్క దీపక్ మహాల్ టాకీసులో 8 వారముల గడువులోనే రూ. 1,08,000 వసూలుచేసి ఆంధ్ర చలన చిత్రరంగంలో నూతన రికార్డును స్థాపించి ఇంకను 18 వ సంయుక్త వారములో విజయవంతముగా నడచుచున్న ఆనందకరమైన అపూర్వ చిత్రం.



దర్శకత్వం:- ఆదుర్తి సుబ్బారావు.

సంగీతం:- రాజేశ్వర్ రావు.

దీపక్ మహాల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఈ రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

రాజేశ్వర్ టాకీస్, సికింద్రాబాదులో నేటితో ఆఖరు.

—నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

గొప్ప పౌరాణిక చిత్రమని అని కుటుంబములో పొగడుచున్నవి.

అగర్ వాల్ ప్రొడక్షన్స్ వారి:

అమృత మంథన్

తా: ఉషాకిరన్, మన్ హర్ దేశాయ్, సుందర్, ఫల్హాన్

దర్శకత్వం మరియు సంగీతం:- యస్. యన్. త్రిపాఠి.

అశోక్ హైద్రాబాద్ — ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు రీగల్ - వరంగల్.

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతివారిచే ఏకగ్రీవముగా పొగడబడిన చిత్రం

శ్రీకృష్ణ బాలాజీ ప్రొడక్షన్స్

ఆదర్శవీరులు

(తెలుగు)

—:ఒకే పర్యాయం:—

సాగర్ హైదరాబాద్ చిత్రా సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి- వరంగల్ శ్రీనివాస్- రామవరం

—ఈస్ట్ ఇండియా విడుదల.

వాణిజ్య వార్తావళి

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్ గంజ్ అండ్ కమీషన్ ఏజంటు ఫోన్ నెం 44 2 హైదరాబాద్, ఫిబ్ర 23 (క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్కులు బియ్యం	54-00 56-50
నుజ్జులు	18-00 59-00
నెం. 19 నెంబర్లు	55 00 58-00
దొడ్డు బియ్యం	53 50 54 50
గర్కలు	54.00 66-00
నానకరాంలు	56-00 61-00
బంగారు తీగెలు	74-00 76-00
గొట్టెబియ్యం	49-00 52-00
24 నెంబర్లు	68-00 76-00
ఎస్.కె.కె. బియ్యం	62-00 75-00
కొత్తసాంబర్లు	69-00 71-00
పాతసాంబర్లు	76-00 89-00
కుసుమ బియ్యం	55-00 64-00
పచ్చజొన్నలు	85-00 87-50
చప్టి జొన్నలు	40-50 42-00
తెల్లజొన్నలు	43 00 46-50
పసుపు	115-00 117-00
కందులు పెద్దవి	42-00 44-50
కందులు చిన్నవి	85-00 87-50
మినుములు	66-00 70-00
సెనగలు	48-00 51-00
పెసలు	48-00 51-00
ఉలవలు	27-50 33-00
వెల్లం	27-00 33-00
మిరపకాయలు	70-00 148-00
చింతపండు	56-00 100-00
పుల్లిగడ్డ	8-00 13-00
యెల్లిగడ్డ	58-00 69-00
తెల్లనువ్వులు	108-00 181-00
ఆముదాలు	64-00 65-50
ధనియాలు	60-00 67-00
కుసుమలు	46-00 49-00
యిలాతిపల్కు పెద్దది	102-00 104-00
యిలాతిపల్కు సం॥ 18	77-00 82-50
బన్సి గోధుమలు	65-00 71-00
కర్ బతి గోధుమలు	60-00 65-00
పత్తిగింజలు	35 00 38 00
కందిపప్పు పెద్దది	60-00 61-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	57-00 62-00
మినుపపప్పు	88-00 90-00
పెసరపప్పు	70-00 72-00
పల్కు సూనె 10 కిలో	19-00 19-12
కల్నిపిండి	22-75 23-50
అనుములు	84-00 87-00

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారిచంద్రయ్య ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, ఫిబ్రవరి 23

బంగారం 10 గ్రాం	128-50
ఆర్నోక్ చిప్ ,,	128-75
నవరసు	97-00
వెండి (1కిలోగ్రాం)	216-00
వెండి చిల్లర	2-18

సైకిలుదొంగకు 9 నెలలు జైలు

నగర 3 వ మేజిస్ట్రేట్ యాదగిరి రావు, పోచయ్యఅనువాని పై పెట్టిన 3 సైకిలు దొంగతనం నేరాలను విచారించి 9 మాసాలు కఠినజైలుశిక్ష విధించారు.

యీ నెల 19 న చిరాలబస్తీలో పోచయ్య ఒకసైకిలు అమ్ముతుండగా పోలీసులకు పట్టుబడ్డాడని పోలీసులు కేసుదర్యాప్తు జరుపగా వానివద్దనుంచి 2 సైకిళ్ళు దొరికాయని తెలుస్తున్నది

కావలెను

గృహ నిర్మాణములో అనుభవముగల మేస్త్రీలు, ఓవర్సీయర్లు, సూపర్ వైజర్లు, ఎక్కౌంటెంట్లు పూర్తి వివరములతో "దుర్గారామ్ ప్రసాద్, జూబిలీహిల్స్, హైదరాబాదు-4 నకు దరఖాస్తులు పంపవలయును.

అమ్మకానికి కారు

మెర్సిడస్ బెంజ్, కన్వర్టిబుల్ మాడల్ 1939, హెచ్. పి. 19.4 సౌకర్యప్రదమైనది పది మంది కూర్చొను వసతికలది అమ్మకమునకు సిద్ధముగా కలదు. కారు మంచి స్థితిలో ఉన్నది. వలయువారు క్రింది వారితో సంప్రదించవలెను.

వి. ఎన్. ఆచార్య C/o గోలకొండ పత్రిక హైదరాబాద్.

గుజరాత్ రాష్ట్రంలో ఎన్నికల సరళి

మూడింటరెండువంతుల అసెంబ్లీస్థానాలకునమాప్తి

అహ్మదాబాద్, ఫిబ్ర 23

21 లోకసభ నియోజకవర్గాలు 51 అసెంబ్లీ నియోజక వర్గాలలో నేడు గుజరాత్ రాష్ట్రమందు ముమ్మరంగా పోలింగ్ జరిగింది ఈ మధ్యాహ్నము వరకే దాదాపు ముప్పదిశాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నటుల ముప్పది పోలింగ్ బూత్‌ల నుండి ఇక్కడికి అందిన సమాచారము వల్ల తెలుస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఉదయంనుండే పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలు బారులుతీరి నిలబడ్డారట. కొన్ని పోలింగ్ స్టేషన్‌లలో పురుషుల కన్న స్త్రీలే ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నేటి పోలింగ్‌తో గుజరాత్ రాష్ట్ర శాసనసభ యొక్క 154 స్థానాలలో మూడింట రెండు వంతులకు ఎన్నికలు పూర్తి అయినట్లే మిగతా నియోజకవర్గాలలో 26 వ తేదీన పోలింగ్ జరుగుతుంది. ఈరోజు పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో 151 అభ్యర్థులు రంగమందు కలరు. వీరిలో 51 కాంగ్రెస్, 32 స్వతంత్రపార్టీ, 18 ప్రజా సోషలిస్టు పార్టీ, 4 రిపబ్లికన్ పార్టీ, 4 జనసంఘం, 2 హిందూమహా సభ, 40 మంది ఇండిపెండెంట్లు కలరు.

.....

ఉత్తర లూధియానా నియోజకవర్గం

ఆచోకి తెలియని అభ్యర్థి జాడ తెలిసినవైనం

చండిఘర్, ఫిబ్ర 23

ఉత్తరలూధియానా నుండిపంజాబ్ శాసనసభకు పోటీ చేస్తున్న ఇండిపెండెంటు బాబూ బచన్ సింగ్ యు. పి. లోని ఫిలిభిట్ లో కాన్పించాడని తెలుస్తున్నది. ఈతను గత పదిహేనురోజుల నుండి కాన్పించడంలేదని పుకార్లుబయలు దేరాయి.

బచన్ సింగ్ గడచిన పన్నెండురోజులనుండితమసోదరునివద్ద ఉంటున్నాడట. ఈతనుఇప్పుడు పంజాబ్ కుబయలు దేరాడు.

ఫిబ్రవరి 20 నుండి మాయమైనట్లు తెలుపబడుతున్న రామ్మూర్తి అను మరో అభ్యర్థి ఆచూకీ ఇంకా తెలియరాలేదు.

——

ఒరిస్సాకుచెందిన పోలీసు కానిస్టేబుల్ కు పోలీసు పతకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ఒరిస్సాలోని బాలసోర్ జిల్లాకుచెందిన కానిస్టేబులు శ్రీ సయ్యదు న్సిఅల్లికి సాహసం ప్రదర్శించి నందుకుగాను రాష్ట్రపతి పోలీసు పతకం బహూకరించారని ఈవేళ ప్రచురితమైన భారత ప్రభుత్వ గెజెటులోని ఒక ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

ప్రశంసా పత్రంలో "కానిస్టేబుల్ సయ్యద్ మున్సిఅల్లి ఉద్రిక్తమైఉన్న అల్లరి మూకను ఒంటరిగా ఎదుర్కొనడంలో అసామాన్యమైనసాహసం ప్రదర్శించి తన్మూలముగా ఒక గ్రామస్థుని ప్రాణం కాపాడాడు" అని వివరించబడింది.

——

రామ్‌నగర్‌లో కాంగ్రెసు బహిరంగసభ

(స్వ. వి.)

మహబూబ్‌నగర్, ఫిబ్ర 23

మహబూబ్ నగర పట్టణమునకు చెందిన రామ్‌నగర్‌లో శ్రీ ఎస్. చంద్రయ్య మండల కాంగ్రెసు కమిటి అధ్యక్షుల అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. ఇట్టి బహిరంగసభ గోశ్రీయుతులు సత్తూరు రంగయ్య పురపాలక సంఘ అధ్యక్షులు మహబూబ్ అలీ, పురపాలక సంఘ సభ్యుడు ఎస్ చంద్రయ్య మండల కాంగ్రెసు అధ్యక్షులు ప్రసంగించారు. వీరు తమప్రసంగాలలో స్వతంత్ర అభ్యర్థులకు ఓట్లు వేసిన దారిలో పోయేవానికి వేసినట్లుగా అగుననిరి. మాతృసంస్థ అగు కాంగ్రెసుకు మాత్రమే ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

ప్రత్యేక విదర్భరాష్ట్రం

తాము వ్యతిరేకి అనిప్రధాని పునరుద్ఘాటన

నాగపూర్, ఫిబ్రవరి 23

విదర్భ రాష్ట్రనిర్మాణానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తమవ్యతిరేకతను తెలిపారు.

నాగపూర్ నగరకాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ డబ్ల్యు. జి. గవాండేకు ప్రధాని నెహ్రూ పంపిన టెలిగ్రాంలో విదర్భ రాష్ట్ర వాదాన్ని తాముబలపరచలేమని తెలిపారు.

ఇంకా ఆ టెలిగ్రాంలో విదర్భ నియోజకవర్గాలనుండి లోకసభ, విధానసభకు నిలబడు కాంగ్రెసు అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల ప్రచార సందర్భంగాతుపాకికాల్పులు

ఆరుగురికి గాయాలు

ఫెరోజ్‌పూర్, ఫిబ్ర 23

గురుహర్ సాహ అసెంబ్లీ నియోజకవర్గంలోని మాతాలా గ్రామములోఎన్నికలలో పోటీచేసేఒక అభ్యర్థికి ప్రచారం చేస్తుండటంలో ఘర్షణ చెలరేగి ఆరుగురు తుపాకి కాల్పులవల్ల గాయపడినారు గాయపడిన వారిలో ఇద్దరు బాలురు కలరు. గాయపడిన వారంతా అస్పత్రిలో చికిత్సకై చేర్పబడినారు. ఈ ఘర్షణ సందర్భంగా ఇంతవరకు ఎవరూ అరెస్టు చేయబడలేదు.

ఛాస్పూర్‌లో గ్రామసహాయక శిక్షణ శిబిరం

వర్గల్ బ్లాక్ సమితి ఆధ్వర్యాన

మెదక్, ఫిబ్ర 23

వర్గల్ బ్లాక్ పంచాయతీసమితిఆధ్వర్యాన ఛాస్పూర్ గ్రామంలో యీ నెల 10వ తేదినుంచి 12వ తేదీ వరకు గ్రామసహాయకుల శిక్షణ శిబిరం నిర్వహించబడినది వర్గల్ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీఆర్. సత్యనారాయణ శిబిరాన్ని ప్రారంభిస్తూ స్వయం సహాయకార్యక్రమాలకుఅత్యంతప్రాముఖ్యమిచ్చి వాటికై కృషిచేయవలసిందనిశిబిరంలోశిక్షణపొందవచ్చినవిద్యార్థులకు సలహాయిచ్చారు.

సమాజాభివృద్ధిని సాధించుటకయి అమలుజరప నిర్దేశించిన కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలలోఅధికారులతో గ్రామస్థులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమితిసోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజరు శ్రీ హరిప్రసాదరావు శిబిరం లక్ష్యాలను ఆశయాలను వివరించి సమాజాభివృద్ధికై జరుగుకృషికి యీ శిబిరాలుయెంతో దోహదము చేస్తాయని వీటిఅవసరమెంతైనా వున్నదన్నారు.

పంచాయతీ రాజ్యం, పరిశ్రమలు సహకారాలనుగురించి వ్యవసాయపశుసంవర్ధన విషయాలను గురించి విద్యార్థులకు యీ మూడు రోజులలోనూ ఉపన్యాసపాఠాలు చెప్పబడ్డాయి.

ఇంకా పంచాయతీసమితిలోనివివిధ విస్తరణాధికారులు వ్యవసాయ పశుసంవర్ధన విషయాలలో ప్రాక్టికల్‌చేసి చూపారుసాంస్కృతికకార్యక్రమాలు శిబిరం నడచిన కాలంలో నిర్వహించబడినవి. ఆఖరు రోజున జరిగిన సభలో సమితి అధ్యక్షులు బి.డి.ఓ.విస్తరణాధికారులు, గ్రామస్థులనుద్దేశించిప్రసంగించారు. 53 మంది యీ శిబిరములో శిక్షణ పొందారు.

సికింద్రాబాదులో ఉన్న హైదరాబాదు సికింద్రాబాద్ జంటనగరములకు సంబంధము గల

సిటీ సివిల్ కోర్టు ప్రధాన జడ్జి కోర్టులో

ఒరిజినల్ పిటిషన్ నెం. 16 ఆఫ్ 1962

యన్. అన్నపూర్ణ ... పిటిషనర్

మరియు

యన్. రాజమ్ అండ్ ఇతరులు ... ప్రతివాదులు

ఎవరికి చెందితే వారికి

సికింద్రాబాద్ లోని నెం. 147 హైదర్ బస్తీ లో నివసించు 22-11-1961 తేదీన చనిపోయిన ఎన్. సరసింహం భార్య ఎన్. అన్నపూర్ణ హిందువు, 38 సం॥ వయస్సుగల ఆమె 1925 సం॥ ఇండియన్ సక్సెషన్ ఆక్టు యొక్క పదియవ విభాగము ప్రకారము తనభర్త చేసిన అప్పులు, సెక్యూరిటీలను తీర్చుటకుగాను ఒక సర్టిఫికెట్ ఇవ్వవలసినదిగా ఈ కోర్టులో 6-2-1962 తేదీన ఒక దరఖాస్తు పెట్టినది. సదరు దరఖాస్తును విచారించుటకు గాను 6-3-1962 తేదీ నిర్ణయించబడినది. ఎవరికైనను ఎట్టి అక్షేపణలు ఉన్నయెడల, అట్టి వారు హియరింగుతేదినాడు హాజరై వారి అక్షేపణలను తెలుపవలెను. మరియు ఈ విషయమై మీరు ఎట్టిదరఖాస్తు పెట్టుకొనవసరము లేదని ఇందుమూలముగా తెలుసుకొనవలెను. అన్నపూర్ణ అడ్రసుపైన తెలుపబడినది.

1962 సం॥ ఫిబ్రవరి 23 వ తేదీ జారీ చేయబడినది.

బై ఆర్డరు

(సం) బి. యస్. దేవేంద్ర

బి. ఏ; బి. యల్.

పిటిషనర్ తరపున అడ్వకేటు,

సికింద్రాబాద్.

టెండరు నోటీసు

మహబూబ్‌నగర్ జిల్లా హెడ్ క్వార్టరులోని గొల్లాపల్లి ఫారమునకు 1962-63 సం॥నకు గాను పశుగ్రాసములు సప్లయిచేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకంచారుచే 28-3-1962 సాయంత్రము 4 గంటలవరకు కోరబడుచున్నవి.

టెండరు ఫారము మరియు షెడ్యూలుపై తెలిపిన తేదీలోగా ఆఫీసు పనిచేయు దినములలో ఏ రోజునగాని ఒక్కొక్క సెట్టు ఒకటి 5-10 (ఐదు రూపాయాల పది నయాపైసలు) నగదుగాని మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. ఒకరికి ఉన్న ఫారములు మరి ఒకరికి చెల్లవు.

సూపరింటెండెంటు

మహబూబ్‌నగరము తేది 12-2-1962 } మేషాభివృద్ధిశాల, మహబూబ్‌నగర్.

టర్కీలో ప్రభుత్వవ్యతిరేక ముగా సైనిక ప్రదర్శనలు

ప్రభుత్వ అనుకూల దళాలచే పరిస్థితుల అదుపు

అంకారా, ఫిబ్ర 23

నిన్న టర్కీ ప్రభుత్వానికి వ్యతిరేకముగా ప్రదర్శనలు జరిపిన సైనిక దళాలలో చాలా భాగం ఈరోజు ప్రభుత్వానికి విశ్వాసపాత్రంగా మారిపోయినవి. నిన్న ఈ ప్రదర్శనల జరిపిన సైనిక దళాల ముఖ్యాధికారుల అరెస్టు ఈ వేకువజామున మొదలయినది.

ప్రభుత్వానికి విశ్వాసపాత్రముగా ఉన్నదళాలు రేడియో ట్రాన్స్‌మిషన్ స్టేషన్ ను ఆక్రమించుకోగలిగాయి. అంకారా రేడియో యథా ప్రకారముగా ప్రసారాల ప్రారంభించింది. విమాన కేంద్రం మాత్రం ఇంకా తిరుగుబాటు సైనికుల చేతులలో ఉన్నది. ప్రభుత్వ వ్యతిరేకముగా జరిగిన ఈ ప్రదర్శనలలో దాదాపు 600 సైనికాధికారులకు సంబంధం కలదని తలచబడుతున్నది.

జనరల్ ఇస్మత్ ఐనోనూ ప్రభుత్వ మిప్పుడు పరిస్థితుల నదుపులోనికి తెగలిగింది.

మొదటి, రెండవ మరియు మూడవ సైన్యాలు విమాన నౌకాదళాలు జనరల్ ఐనోనూ ప్రభుత్వపట్ల తమ భక్తి విశ్వాసాల ప్రకటించాయి.

ఈ విశ్వాస ప్రకటన ప్రదర్శనలలో దాదాపు 800 సైనికులు పాల్గొన్నారు ప్రభుత్వ సభ్యుల ఎవరినీ టర్కీ విమాన దళంవారు తమ కస్టడీలోనికి తీసుకోలేదని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నవి.

[మరికొన్ని వార్తలు రెండో పేజీలో- సం॥]

...—

తెలంగాణా ప్రాంతానికి

బంబంధించిన హెచ్.యస్ సి బహుశార్థ సాధక హెచ్.యస్.పి. వార్షిక పరీక్షలు మార్చి 26 వ తేదినుంచి ప్రారంభమవుతాయి.

పార్లమెంటు నియోజక వర్గాల పటం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

భారతప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ భారత దేశములోని పార్లమెంటు నియోజక వర్గాల పటాన్ని ప్రచురించింది. జాతీయ అట్లాసుసంస్థ యీపటాన్ని తయారు చేసింది. ఇలాంటి పటాన్ని ప్రచురించడం యిదే తొలిసారి.

పార్లమెంటు, శాసనసభా నియోజక వర్గాల పునర్విభజన ఉత్తర్వు 1961 మేరకు 494 పార్లమెంటు నియోజకవర్గాల పేర్లు వరుసనంబర్లు: సరిహద్దులు ఆపటంలో ఇవ్వబడ్డాయి- పటము వెనుక వైపున సంగ్రహ వివరణలు యివ్వబడ్డాయి. దీని ఖరీదు 1రూపాయి 25 నయాపైసలు.

సొమ్ము ముందుగా యీ క్రింది చిరునామాకు మనీఆర్డరు చేసి ప్రతులను పొందవచ్చును. డైరెక్టరు జాతీయ అట్లాసు సంస్థ, 1, లోయల్ సర్క్యులర్ రోడ్డు, కలకత్తా.

—...

శాసనమండలి ఎన్నికల వివాదం

సుప్రీంకోర్టుచే అపీలు అంగీకారం

హైదరాబాదు, ఫిబ్రవరి 23

ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి శ్రీ ఎ. సీతారామారెడ్డి గ్రాడ్యుయేట్ల నియోజకవర్గము నుండి ఎన్నిక కావడాన్ని ఛాలెంజిచేస్తూ శ్రీ ఎ. వెంకట్రామయ్య పెట్టుకున్న దరఖాస్తును సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి అంగీకరించింది శ్రీ వెంకట్రామయ్య దరఖాస్తును రాష్ట్రములో ఎన్నికల ట్రిబ్యునల్, హైకోర్టు త్రోసివుచ్చి ఉన్నాయి. —...

కరీంనగర్ జిల్లా సర్వోదయ మండలిచే ఓటర్లకు శిక్షణ

కరీంనగర్, ఫిబ్ర 23

కరీంనగర్ నియోజకవర్గములో సాధారణ ఎన్నికల సందర్భమున ఓటర్లకు శిక్షణ యొసంగుటకు ఒక కరపత్రము ప్రచురింపబడెను. కరీంనగర్ పట్టణములోగల వీధి వీధిలో సర్వోదయ కార్యకర్తలు ఓటర్లను కలుసుకొని ప్రబోధముచేస్తూ కర పత్రములను పంచిరి.

వివిధ సందర్భములలో జరిగిన సమావేశములలో శ్రీ వి. వెంకటరామారావుగారు ఉపన్యసించినప్పుడు విద్యార్థులు ఎన్నికలకార్యక్రమాలలో పాల్గొనరాదని, రాజకీయపక్షాలువిద్యార్థులను పిల్లలను ఎన్నికల ప్రచారమునకై ఉపయోగించుకొనగూడదనియు ప్రకటించిరి.

రాజస్థాన్‌లో ఐదవరోజు పోలింగ్

జైపూర్, ఫిబ్రవరి 23

రాజస్థాన్‌లోనేడుపోలింగ్ యొక్క ఐదవదినం. 21 పార్లమెంటరీ నియోజకవర్గాలు, 66 అసెంబ్లీ నియోజకవర్గాలలో నేడు పోలింగ్ ప్రారంభమైనది. ఈ నియోజకవర్గాలలోని ఓటర్ల సంఖ్య 2778222.

నేడు భవిష్యత నిర్ణయింపబడే అభ్యర్థులలో ముగ్గురురాష్ట్రమంత్రులు ఒక ఉపమంత్రి రాజస్థాన్ శాసన సభ డిప్యూటి స్పీకర్ ఉన్నారు.

దౌసా లోకసభ నియోజక వర్గము నుండి జైపూర్ మహారాజాకుమారుడు పోటీచేస్తున్నాడు- స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఈతనికి నారాయణ్ సింగ్ (కాంగ్రెస్) రామ్‌నారాయణ్ సింగ్ (జనసంఘం) జి. చతుర్వేది (ఆర్. ఆర్. పి.) కాక మరో ఐదుగురు అభ్యర్థుల పోటీ ఉన్నది.

నైజాంలోని 4 సినిమా హాలుల్లో విడుదలైన మొదటి వారంలోనే 50,000 మందికి పైగా చూచారు.

ఇప్పుడు సంయుక్త 4వ వారం నడచుచున్నది

ప్రేక్షకులు క్రిక్కిరిసి వస్తున్నారు చూడండి.

జగపతి పిక్చర్స్ వారి:

ఆరాధన

దర్శకుడు: వి. మధుసూదనరావు

నిర్మాతలు: రంగారావు, రాజేంద్రప్రసాద్

నటీనటులు: సావిత్రి, నాగేశ్వరరావు, జగ్గయ్య, గిరిజ, రేలంగి, రాజశ్రీ, రమణారెడ్డి, రీటా, డా॥ శివరామకృష్ణయ్య, డా॥ రాజారావు

గెస్టులు:- గుమ్మడి, నాగయ్య.

కమల్ హైదరాబాద్ & ప్యారడైజ్ (ఎయిర్ కండిషన్డ్) సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30 గం॥

ఇంకా లక్ష్మీ- వరంగల్ శశిమహల్ రాయ్‌చూరు

---వాణీ రిలీజ్.....

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing press Hyderabad A P